విశాలాంధ్ర

కృష్ణా, ఎన్టీఆర్
గుంటూరు, పల్నాడు

మంగళవారం 20 మే 2025 8 పేజీలు

తక్షణమే కృష్ణా జలాలు అందించాలి

- ఏ కొండూరు ప్రజల ఆశలపై నీళ్లు
- ఇచ్చిన మాటను విస్మరించిన కూటమి ప్రభుత్వం
- సీపీఐ ఎన్టీఆర్ జిల్లా కార్యదర్శి దోనేపూడి

విశాలాంధ్ర-విజయవాడ: ఏ కొండూరు ప్రజల చిరకాల కోరిక కృష్ణా జలాల ప్రాజెక్టు పనులు నత్తనడకను సాగుతున్నాయని, మే నాటికి ప్రాజెక్టు పనులు పూర్తి చేసి ప్రజలకు మంచినీరు అందిస్తా మని కూటమి ప్రభుత్వం ఇచ్చినమాట నీటిమూటల గానే మిగిలిపోయాయని సీపీఐ ఎన్టీఆర్ జిల్లా కార్య దర్శి దోనేపూడి శంకర్ మండిపడ్డారు.

సంవత్సరాలు గడుస్తున్నా ప్రాజెక్టు పూర్తికాకపోవడం, కలుషితమైన నీటితో రోజురోజుకు కిడ్నీ బాధితులు తీవ్రతరం అవుతున్న ప్రభుత్వానికి పట్టదా అంటూ ప్రశ్నిం చారు. సీపీఐ ఏ కొండూరు మండలం రెండో మహా సభ దాడి ఆదినారాయణ అధ్యక్షతన సోమవారం మోహన్ గార్డెన్స్ లో నిర్వహించారు. తొలుత పార్టీ సీనియర్ నాయకులు పసుపులేటి రామారవు పార్టీ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ మహాసభకు ముఖ్య అతిథిగా హాజరైన దోనేపూడి శంకర్ మాట్లాడుతూ ఈ ప్రాంత ప్రజల కోసం పార్టీ తరపున అలుపురేగని పోరాటాలలో భాగంగా ఏ కొండూరు నుండి విజయవాడ కలెక్టరేట్ వరకు మూడు రోజులు పాదయాత్ర నిర్వహించి ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ కి వినతి పత్రాన్ని అందజేయడం జరిగిందని తెలిపారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుతో హామీని పొందేలా పోరాటం చేసి మండలానికి కృష్ణా జలాలు వచ్చేలా చేయడం కేవలం సీపీఐకే మాత్రమే దక్కుతుందన్నారు. కృష్ణా జలాల మిగిలిన పైపులైన్ల పనులు ప్రారంభమై వేగవంతంగా పనులు పూర్తి చేసి మంచి నీటిని సరఫరా అందించడం విస్మరించారని అన్నారు. తక్షణమే ప్రభుత్వం స్పందించి మంచినీటి సరఫరాను ప్రజలందరికీ అందించాలని దోనేపూడి శంకర్ డిమాండ్ చేశారు.

చెలరేగిపోతున్న ఇసుక మాఫియా...

జిల్లాలోని ఇసుక మాఫియా చెలరేగిపోతుందని, దొంగ మార్గాలలో ఇసుకను అక్రమంగా తరలించి కోట్లాది రూపాయిలు సొమ్ము -మిగతా 2 లో ...

మహిళా కమిషన్ ఛైర్‌పర్సన్ రాయపాటి శైలజకు సీపీఐ నాయకుల శుభాకాంక్షలు

విశాలాంధ్ర-మంగళగిరి : రాష్ట్ర మహిళా కమిషన్ ఛైర్‌పర్సన్‌గా బాధ్యతలు స్వీకరించిన రాయపాటి శైలజను సోమవారం సాయంత్రం గుంటూరు జిల్లా తాడేపల్లిలోని ఆమె నివాసంలో సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కె.రామకృష్ణ, సహాయ కార్యదర్శి ముప్పాళ్ల నాగేశ్వరరావు, జాతీయ కార్యవర్గ సభ్యురాలు అక్కినేని వనజ, రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జంగాల అజయ్‌కుమార్, ఆంధ్రప్రదేశ్ మహిళా సమాఖ్య రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దుర్గాభవానిలు మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఛైర్‌పర్సన్‌కు పుష్పగుచ్చం అందజేసి శాలువాతో సత్కరించారు. సీపీఐ మంగళగిరి నియోజకవర్గ కార్యదర్శి చిన్ని తిరుపతయ్య, సహాయ కార్యదర్శి కంచర్ల కాశయ్య, మండల కార్యదర్శి జాలాది జాన్ బాబులు శుభాకాంక్షలు తెలిపిన వారిలో ఉన్నారు.

తిరువూరు మున్సిపల్ ఛైర్మన్ ఎన్నికల్లో టీడీపీ దౌర్జన్యం

ఎన్నికల కమిషనర్‌కు ఫిర్యాదు చేసిన వైసీపీ ప్రతినిధి బృందం

విశాలాంధ్ర-విజయవాడ: తిరువూరు మున్సిపాలిటీ ఛైర్మన్ ఎన్నిక సందర్భంగా అధికార పార్టీ చట్టవిరుద్ధంగా, దౌర్జన్యంగా వ్యవహరించిందని వైసీపీ ప్రతినిధి బృందం సోమవారం విజయవాడలో రాష్ట్ర ఎన్నికల కమిషనర్ నీలం సాహ్నిని కలిసి ఫిర్యాదు చేసింది. తమ పార్టీ నుంచి గెలిచిన కౌన్సిలర్‌ను ఏకంగా కిడ్నాప్ చేశారని, అధికార పార్టీ ఆగడాలను అడ్డుకోవాల్సిన పోలీస్ అధికారులు వారికి అండగా నిలిచారని ఎన్నికల కమిషనర్‌కు -మిగతా 2 లో ...

'సూపర్ సిక్స్' అమలు చేయాలి

విశాలాంధ్ర-నరసరావుపేట : ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీల మేరకు సూపర్ సిక్స్ పథకాలను తక్షణమే అమలు చేయాలని సీపీఐ పల్నాడు జిల్లా సహాయ కార్యదర్శులు కాసా రాంబాబు, షేక్ హుస్సేన్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ మేరకు సోమవారం నారాయణపురంలోని సీపీఐ కల్యాణ మడపంలో పార్టీ మండల స్థాయి మహాసభను నిర్వహించారు. దీనికి జిల్లా కౌన్సిల్ సభ్యుడు మురికిపూడి సర్వయ్య అధ్యక్షత వహించారు. ముఖ్య అతిధులుగా హాజరైన కాసా రాంబాబు, షేక్ హుస్సేన్ మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలపై పోరాటాలకు సిద్దం కావాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. సిమెంటు పరిశ్రమల్లో స్థానికులకు 75 శాతం ఉద్యోగ అవకాశాలు కల్పించాలని వాటి యాజమాన్యాలను కోరారు. పొందుగల కృష్ణానది నుంచి దండివాగు ఎత్తిపోతల పథకం వరకు పైపులైను నిర్మించి సాగునీటిని సరఫరా చేయాలని, జీవనది నాగులేరు పై లోలెవెల్ బ్రిడ్జి ని నిర్మించాలని, సీపీఐ కాలనీల్లో నివసిస్తున్న నిరుపేద ప్రజలకు ఇంటి నివేశన స్థలాలకు పట్టాలు ఇవ్వాలని ప్రభుత్వాన్ని కోరారు.. సీపీఐ గురజాల నియోజకవర్గ కార్యదర్శి మందపాటి రమణారెడ్డి మాట్లాడుతూ ఇప్పటికైనా సూపర్ సిక్స్ పథకాలను అమలు చేయకపోతే -మిగతా 2 లో ...

సీఎం చంద్రబాబుతోనే

అభివృద్ధి, సంక్షేమం

విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి

విశాలాంధ్ర-దుర్గి: రాష్ట్ర అభివృద్ధి, సంక్షేమం సీఎం నారా చంద్రబాబునాయుడుతోనే సాధ్యమని పల్నాడు జిల్లా ఇన్‌చార్జీ, విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ అన్నారు. దుర్గిలో రూ.3.24 కోట్లతో ఎ.పి.మోడల్ స్కూల్ బాలికల వసతి గృహం, కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం అప్ గ్రేడ్ జూనియర్ కళాశాల అదనపు సౌకర్యాల నిర్మాణ పనులకు శంకు స్థాపన కార్యక్రమానికీ ఆయన విచ్చేశారు. మంత్రి గొట్టిపాటి, ఎంపి లావు శ్రీకృష్ణ దేవరాయులు, ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డితో కలిసి నిర్మాణ పనుల శిలాఫలకాలను ఆయన ఆవిష్కరించారు. కస్తూర్బా, ఎ.పి మోడల్ స్కూల్ ఉపాధ్యాయులతో మాట్లాడారు. తొలుత ఎంపీపీ యేచూరి సునీత సాయి శంకర్, టీడీపీ సీనియర్ నాయకులు లింగా రమేష్, తహశీల్దార్ ఫణీంద్ర కుమార్, ఎంపీడీఓ శివప్రసాద్ స్వాగతం పలకగా పురోహితులు బాజాభజంత్రీల నడుమ పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. పార్టీ నాయకులు, కార్యకర్తలు ఘన స్వాగతం పలికారు.

టిడ్కో ఇల్లు వెంటనే పంపిణీ చేయాలి

ఆల్ట్రాటెక్, రామ్‌కో సిమెంట్ క్షతగ్రాతులకు వెంటనే నష్టపరిహారం ఇవ్వాలి... జూనెబోయిన శ్రీనివాసరావు

విశాలాంధ్ర-జగ్గయ్యపేట: లబ్దిదారులకు టిడ్కో ఇళ్లను వెంటనే పంపిణీ చేయాలని సీపీఐ పట్టణ కార్యదర్శి జూనెబోయిన శ్రీనివాసరావు డిమాండ్ చేశారు. సోమవారం పట్టణంలోని బి కన్వెన్షన్ హాల్ నందు కలెక్టర్ జి లక్ష్మీశ ఆధ్వర్యంలో జరిగిన ప్రజా సమస్యల పరిష్కార వేదికలో ప్రజా సమస్యలు పరిష్కారించాలని కోరుతూ కలెక్టర్‌కు, స్థానిక ఎమ్మెల్యే శ్రీరాం తాతయ్యకు వినపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా శ్రీనివాసరావు మాట్లాడుతూ టిట్కో ఇండ్లపై ప్రభుత్వం తీసుకున్న రుణాలను బ్యాంకులకు వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు. దేవాలయ స్థలాలో ఏళ్ళ తరబడి ఇండ్లు కట్టుకొని నివాసం ఉంటున్న వారికి రిజిస్ట్రేషన్ కొనసాగించాలని, అభ్యంతరం లేనటువంటి సర్వే నెంబర్ 158 యన్.జి.ఓ కాలనీలోని స్థలాలను మచిలీపట్నం కలెక్టర్ కార్యాలయంలో లాక్ ని తొలగించి రిజిస్ట్రేషన్ చేసుకొనేలా చర్యలు తీసుకోవాలని, ఎన్.జి.ఓ కాలనీ -మిగతా 2 లో ...

(మొదటి పేజీ తరువాయి)

తక్షణమే కృష్ణా జలాలు అందించాలి

చేసుకుంటున్నారని దొనేపూడి శంకర్ మండిపడ్డారు. అక్రమంగా ఇసుకను తరలింపును నియంత్రించడంలో అధికారులు పూర్తిస్థాయిలో విఫలం చెందారని ఆరోపించారు. అక్రమంగా తిరువూరు పరిసర ప్రాంతాల మార్గాల నుండి దొంగ చాటుగా ఇసుక రవాణా చేయడం సహించబోమని స్పష్టం చేశారు. అక్రమాలను అడ్డుకట్ట వేసేందుకు ఎప్పటికప్పుడు తమ పార్టీ అప్రమత్తంగా ఉంటుందని ప్రకటించారు. ప్రభుత్వ అధికారుల నిర్లక్ష్యానికి ఇసుక మాఫియా రవాణా చేస్తున్న ఆపలేక చేతులెత్తేశారని అన్నారు. 26 మార్గాల నుండి ఇసుక రవాణా చేస్తూ అధికారుల కళ్లు కప్పుతున్నారని ఆరోపించారు. రామచంద్రాపురం జాతీయ రహదారి పనులు పూర్తి చేసే విధంగా చర్యలు చేపట్టకపోతే సీపీఐ పోరాటానికి సిద్ధమవుతుందని తెలిపారు. ప్రయాణికుల అవస్థ పడుతున్న పరిస్థితుల రీత్యా రహదారి పనులను పూర్తి చేయాలని దొనేపూడి శంకర్ డిమాండ్ చేశారు. ఈ మహాసభకు పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు తూము కృష్ణయ్య, నియోజకవర్గ కార్యదర్శి ఎస్ కె నాగుల్ మీరా, కౌలు రైతు సంఘం ఎన్టీఆర్ జిల్లా ప్రధాన కార్యదర్శి మేకల డేవిడ్, పార్టీ మండల కార్యదర్శి ముచ్చింతల వెంకటేశ్వర్ రావు, సీనియర్ నాయకులు పంబి మోహన్, రావు తేళ్లూరి సంగీతరావు, గద్దల వెంకటేశ్వరరావు, ఎస్కే కరిముల్లా, ఏఐవైఎఫ్ ముచ్చింతల మహేష్, బాణావతు సురేంద్ర,చేతి వృత్తిదారుల జిల్లా సమాఖ్య కార్యదర్శి బుద్ధరావు వెంకట్రావు, పార్టీ మహిళ సభ్యులు సక్కుర్తి కుమారి,భూక్య చిట్టెమ్మ, కోల లక్ష్మీకాంతం తదితరులు పాల్గొన్నారు.

'సూపర్ సిక్స్' అమలు చేయాలి

పార్టీ పరంగా ప్రజల మద్దతును కూడగట్టుకొని పోరాటాలు చేస్తామని హెచ్చరించారు. .తొలుత కాసా రాంబాబు పార్టీ జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ గురజాల నియోజకవర్గ అధ్యక్షుడు వేముల వెంకటరెడ్డి, పార్టీ సీనియరు నాయకులు బుర్రి కృష్ణారెడ్డి, తెలనాకుల సత్యానారాయణ, జిల్లా కౌన్సిల్ సభ్యురాలు శాంతి, పార్టీ దాచేపల్లి , కేసానపల్లి, రోశయ్య కాలనీ కార్యదర్శులు ఎల్ల భాస్కర్, ఆనంద్ కుమార్, రేపూరి రామయ్య, షేక్ గాలీసా, గంగారం మీరావలి, నేరెళ్ళ కొండలు తదితరులు మాట్లాడారు. పార్టీ శ్రేణులు, మహిళలు, కార్మికులు పాల్గొన్నారు.

తిరువూరు మున్సిపల్ చైర్మన్ ఎన్నికల్లో టీడీపీ దౌర్జన్యం

వివరించారు. తిరువూరు డీఎస్పీ, ఎస్సైపై చర్యలు తీసుకోవాలని, టీడీపీ నాయకుల దాడులకు సంబంధించిన వీడియోలను ఎన్నికల కమిషనర్‌కు సమర్పించారు.ప్రజాస్వామ్య వ్యవస్థను అపహాస్యం చేస్తూ వారు వ్యవహరించిన తీరుపై చట్టరీత్యా చర్య తీసుకోవాలని ప్రతినిధి బృందంలోని మాజీ మంత్రి వెల్లంపల్లి శ్రీనివాస్, ఎమ్మెల్సీ ఎం.అరుణ్‌కుమార్, మాజీ ఎమ్మెల్యే మల్లాది విష్ణు, వైసీపీ ఎన్టీఆర్ జిల్లా అధ్యక్షుడు దేవినేని అవినాష్‌లు విజ్ఞప్తి చేశారు.

టిడ్కో ఇల్లు వెంటనే పంపిణీ చేయాలి

మీదుగా కోదాడ నుండి ఆర్.టి.సి కాలనీ వరకు నూతన రోడ్డును ఏర్పాటు చేయాలని కోరారు. కోదాడ రోడ్డు మరియు విజయవాడ రోడ్డు లో నూతనంగా ఇండ్లు నిర్మించుకుంటూ అభివృద్ధి అవుతున్న ప్రాంతంలో మున్సిపాలిటీ రోడ్లు, డ్రైనేజీ,త్రాగునీరు సౌకర్యాన్ని ప్రజా అవసరం కోసం కల్పించాలని, ఇప్పటికే సుమారు 2000 మంది ఇండ్ల స్థలాల కోసం అర్జీ లు దాఖలు చేసారని, పట్టణంలో రెండు సెంట్లు, గ్రామంలో మూడు సెంట్ల ఇండ్ల స్థలాలను,కాలనీ లను వెంటనే అందించాలని కోరారు.ప్రభుత్వ స్థలాలలో నివాసం ఉంటున్న వారికి పట్టాని ఇవ్వాలి.అల్ట్రా టెక్,రాంకో సిమెంట్ కర్మాగారంలో జరిగిన ప్రమాదాల మరణించిన, క్షతగాత్రులైన కార్మికులకు,కోల్డ్ స్టోరేజ్ అగ్నిప్రమాదానికి నష్టపోయిన మిర్చి రైతులను,తుఫాను మరియు గాలి వాన ప్రమాదాలలో ప్రభుత్వం నుండి వెంటనే ఆర్థిక సహాయాన్ని ప్రకటించి వారిని ఆదుకోవాలని కోరుతూ నియోజకవర్గంలో నెలకొన్న పలు సమస్యలను కలెక్టర్ దృష్టికి తీసుకువచ్చారు. ఈ కార్యక్రమంలో పార్టీ జగ్గయ్యపేట పట్టణ సమితి సభ్యులు షేక్ అసదుల్లా,మెటికల శ్రీనివాసరావు,ఏఐవైయఫ్ జిల్లా అధ్యక్షులు కరిసే మధు తదితరులు పాల్గొన్నారు.

శ్రీ విఘ్నేశ్వర స్వామి వారి దేవస్థాన హుండీ ఆదాయం రూ.4.71 లక్షలు

విశాలాంధ్ర-గుడివాడ : స్థానిక మెయిన్ రోడ్డులో వేంచేసి ఉన్న శ్రీవిఘ్నేశ్వర స్వామి వారి దేవస్థానం హుండీ ఆదాయం రూ.4.71లక్షల సమకూరినట్లు ఆలయ కార్యనిర్వహణాధికారి యార్లగడ్డ శ్రీనివాసరావు(వాసు) తెలిపారు. సోమవారం స్థానిక దేవస్థానంలో దేవాదాయ శాఖ ఇన్స్పెక్టర్ వి.సుధాకర్ పర్యవేక్షణలో భక్తులు, ధార్మిక సంస్థల సభ్యులచే లెక్కింపు ప్రక్రియను జరిగింది. మూడు నెలల 16 రోజుల కాలానికి రూ.4,71,048/-ల ఆదాయం సమకూరినట్లు ఈవో యార్లగడ్డ వాసు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉత్సవ కమిటీ చైర్మన్ సాయిన రాజేష్, దేవస్థాన సిబ్బంది మురళి, నారాయణ, పలు ధార్మిక సంస్థల సభ్యులు పాల్గొన్నారు.

నిబద్ధతతో అర్జీలను పరిష్కరించాలి

నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే కఠిన చర్యలు : కలెక్టర్ లక్ష్మీశ

విశాలాంధ్ర-విజయవాడ: ప్రజా సమస్యల పరిష్కార వేదికలో అందిన ప్రతి అర్జీని నిజాయితీతో పరిష్కరించాలని, నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే కఠిన చర్యలు తప్పవని జిల్లా కలెక్టర్ లక్ష్మీశ అధికారులను హెచ్చరించారు. జిల్లాస్థాయి ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని సోమవారం జగ్గయ్యపేట బి. కన్వెన్షన్ లో స్థానిక ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్‌తో కలిసి ఆయన ప్రజల నుండి అర్జీలు స్వీకరించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ నిర్దిష్ట గడువులోగా సమస్యను పరిష్కరించడం ఎంత ప్రధానమో అర్జీదారుడు సంతృప్తి చెందేలా సమస్యను పరిష్కరించడం అంతే ప్రధానమని అన్నారు. ముఖ్యమంత్రి పీజీఆర్ఎస్ కార్యక్రమంపై ప్రత్యేకంగా దృష్టి సారించారని క్రమం తప్పకుండా ప్రతి అంశంపైనా సమీక్ష నిర్వహిస్తున్నట్లు వెల్లడించారు. తహసీల్దార్లు ఎంపీడీవోలు, సర్వేయర్లు తదితరులు క్షేత్రస్థాయిలో సమన్వయంతో పనిచేసి ప్రజల సమస్యలను పరిష్కరించాలని ఆదేశించారు. ప్రతి అర్జీని క్షుణ్ణంగా పరిశీలించి వారం రోజుల్లో కార్యాచరణ నివేదిక ఇవ్వాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో గ్రామ, వార్డు సచివాలయాల ప్రత్యేక అధికారి జి.జ్యోతి, నందిగామ ఆర్డీవో కె. బాలకృష్ణ, డి.ఆర్.డి.ఎ పీడీ ఏఎస్వీ నాంచారరావు, డీపీవో పి.లావణ్య కుమారి, డీఎస్పీలు ఏబీజీ తిలక్, వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

-461 అర్జీల స్వీకరణ

ప్రజల నుంచి మొత్తం 461 అర్జీలు స్వీకరించగా నందిగామ మండలానికి చెందినవి 38, చందర్లపాడు నుంచి 8, వీరుల్లపాడు నుంచి 4, కంచికచర్ల నుంచి 8, పెనుగంచిప్రోలు నుంచి 56, వత్సవాయి నుంచి 44, జగ్గయ్యపేట మండలం నుంచి 222 అర్జీలు రాగా మిగిలినవి ఇతర మండలాల నుంచి వచ్చాయని కలెక్టర్ వివరించారు.

రెవెన్యూ సమస్యల పరిష్కారంపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి.. ఎమ్మెల్యే శ్రీరాం తాతయ్య

రెవెన్యూ సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం ప్రత్యేక దృష్టి పెట్టిందని ఎమ్మెల్యే శ్రీరాం తాతయ్య అన్నారు. ప్రజా సమస్యల పరిష్కార వేదిక అనంతరం విలేకరులతో ఆయన మాట్లాడుతూ నియోజకవర్గ ప్రజలు విజయవాడ వెళ్లనవసరం లేకుండా సోమవారం జగ్గయ్యపేటలో జిల్లాస్థాయి పీజీఆర్ఎస్ కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం చాలా ఆనందం కలిగిస్తోందని అన్నారు. పెన్షన్ల మంజూరు, ఇంటి స్థలం మంజూరు, ఉపాధి కల్పన తదితరాలపై ప్రజలు అర్జీలు సమర్పించడం జరిగింది.. నిర్దిష్ట గడువులోగా అర్జీలను పరిష్కరించడం జరుగుతుందన్నారు. అనంతరం ప్రాంగణంలో ఏర్పాటు చేసిన చెత్త నుంచి సంపద సృష్టి, వర్మీ కంపోస్ట్, ఘన, ద్రవ వ్యర్థాల నిర్వహణ స్టాల్లను కలెక్టర్‌తో కలిసి పరిశీలించి వివరాలు అడిగి తెలుసుకున్నారు.

సాగునీటి కష్టాలు ఉండవు: కలపాల

విశాలాంధ్ర-పెదపారుపూడి : రాష్ట్రంలో తెలుగుదేశం ప్రభుత్వం ఏర్పడినప్పటి నుండి రైతు సంక్షేమం కోసం అనేక పథకాలు ప్రవేశపెట్టి అమలు చేస్తున్న తీరులో భాగంగా పంట కాలువల ద్వారా రైతుల పొలాలకు సాగునీరు అందించడంలో ప్రధాన పాత్ర పోషిస్తున్నదని అందుకు సాగునీటి సంఘ ఎన్నికలు నిర్వహించి వాటి ద్వారా ఆయకట్టు చివరి భూమి వరకు ప్రతి ఎకరానికి నీరు అందించటమే లక్ష్యంగా సీఎం చంద్రబాబు పనిచేస్తున్నారని అందుకు నిదర్శనం మండలంలోని పాత లింగవరం కాలువ జమీదింటకుర్రు నుండి గురువిందగుంట, మహేశ్వరపురం, భూషణ గుళ్ళ తదితర గ్రామాల పొలాలకు సాగునీరు అందించే విధంగా ఆ కాలువ పూడికతీత ప్రత్యక్షంగా తానే దగ్గరుండి తీస్తున్నట్లు తెలుగుదేశం పార్టీ పార్లమెంట్ నియోజకవర్గ నాయకులు కలపాల కిషోర్ ఒక ప్రకటనలో సోమవారం తెలిపారు.

హోంగార్డ్ కుటుంబానికి ఆర్థిక సాయం

విశాలాంధ్ర-విజయవాడ (క్రైం): మరణించిన హోంగార్డ్ కుటుంబానికి విజయవాడ పోలీస్ కమిషనర్ ఎస్వీ రాజశేఖరబాబు ఆర్థిక సహాయం అందించారు. సోమవారం పోలీస్ కమిషనర్ కార్యాలయంలో బ్రైన్ స్ట్రోక్‌తో మరణించిన హోంగార్డ్ శ్రీమన్నారాణ భార్య నరసమ్మకు రూ.5లక్షల చెక్కును అందజేశారు శ్రీమన్నారాయణ విజయవాడ నగర యూనిట్‌లో విధులు నిర్వహిస్తూ బ్రైన్ స్ట్రోక్‌తో మరణించారు. హోంగార్డ్స్ ఎవరైనా మరణించినా, లేదా పదవీ విరమణ చేసినా ఆర్థికంగా ఇబ్బందులు పడకుండా నగరంలో పనిచేస్తున్న హోంగార్డ్స్ అందరూ స్వచ్ఛందంగా వారికి వచ్చే వేతనం నుంచి చనిపోయినా, పదవీ విరమణ పొందిన వారికి ఆర్థికంగా ఆసరా కల్పిస్తున్నారు. ఇందులో భాగంగానే శ్రీమన్నారాయన కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేశారు.ఈ కార్యక్రమంలో అడ్మిన్ డీసీపీ కేజీవీ.సరిత, హోంగార్డ్ ఆర్ఐ, కే.సుధాకరరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

పేదలకు అందించే ఇళ్లను త్వరితగతిన నిర్మించండి

ఏపీ స్టేట్ హౌసింగ్ కార్పొరేషన్ ఎండి శివప్రసాద్

విశాలాంధ్ర-విజయవాడ కార్పొరేషన్ : పేదలకు అందించే ఇళ్లను త్వరితగతిన నిర్మించాలని ఏపీ హౌసింగ్ కార్పొరేషన్ ఎండి ఎం.శివప్రసాద్ అన్నారు. స్థానిక మున్సిపల్ కార్పొరేషన్ ప్రధాన కార్యాలయంలోని మీటింగ్ హాల్లో నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర, ఏపీ స్టేట్ హౌసింగ్ కార్పొరేషన్ ఎండి ఎం.శివప్రసాద్ సోమవారం కాంట్రాక్టర్లు, లబ్ధిదారులు, హౌసింగ్, వీఎంసి అధికారులతో సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు పేదలందరికీ ఇళ్లు ఇచ్చే కార్యక్రమంలో భాగంగా కాంట్రాక్టర్లు అందరూ సహకరించి త్వరితగతిన ఇళ్ల నిర్మాణాన్ని పూర్తి చేయాలని ఆదేశించారు. కాంట్రాక్టర్లు, అధికారుల మధ్య ఉన్న సమన్వయ లోపాన్ని అధిగమించి ఇళ్ల నిర్మాణ సమస్యలను ముఖాముఖిగా చర్చించి వాటిని పరిష్కరించాలన్నారు. ప్రభుత్వం తరఫు నుండి వారికి సంపూర్ణ సహాయం అందుతుందని ఇచ్చి వారికి ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అధికారులు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. కాంట్రాక్టర్లకు కేటాయించిన ఇళ్ల నిర్మాణ పనులను త్వరితగతిన పూర్తి చేసి గడువులోపు అందజేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో నగరపాలక సంస్థ చీఫ్ ఇంజనీర్ ఆర్.శ్రీనాథ్‌రెడ్డి సూపరిండెంటింగ్ ఇంజనీర్ పి.సత్యనారాయణ, యూసీడీ పీవో పి.వెంకటనారాయణ, హౌసింగ్ శాఖ చీఫ్ ఇంజనీర్ వేణుగోపాల్, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లు, పిడి లీలారాణి, హౌసింగ్, వీఎంసి సిబ్బంది పాల్గొన్నారు.

రాష్ట్ర వ్యాప్తంగా 2,100 తలసీమియా రోగులు

ఈ వ్యాధులపై ప్రజల్లో అవగాహన కల్పించాలి : వైద్యశాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్

విశాలాంధ్ర-విజయవాడ: తలసీమియా,సికిల్ సెల్ అనీమియా, హిమోఫీలియా వ్యాధులు జన్యుపరంగా వచ్చేవని, వీటిపై ఇంకా ప్రజల్లో అవగాహన కల్పించాల్సిన అవసరం ఎంతైనా ఉందని రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ తెలిపారు. సోమవారం నగరంలోని హయత్ ప్లేస్ హోటల్‌లో నేషనల్ హెల్త్ మిషన్, హీమోఫోలియా సొసైటీల సంయుక్తంగా రక్త సంబంధిత వ్యాధుల నిర్ధారణ ,చికిత్సల్లో ఆధునిక పద్ధతులపై రెండు రోజుల శిక్షణ మరియు అవగాహన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమాన్ని ప్రారంభించిన అనంతరం మంత్రి మాట్లాడుతూ ఆరోగ్య సంరక్షణలో ఆంధ్రప్రదేశ్ దేశంలోనే అగ్ర స్థానంలో నిలపాలన్నదే కూటమి ప్రభుత్వ ఆకాంక్ష అని అన్నారు. రాష్ట్రంలో దాదాపు 1900 మంది హిమోఫీలియా బాధితులున్నారని, దాదాపు 2,100 మంది తలసీమియాతో ఇదే సంఖ్యలో సికిల్ సెల్ ఎనీమియాతో బాధపడుతున్నారన్నారు. దీనికి మందులు వాడుతూనే ఉండాల్సిన అవసరం ఉందన్నారు. వ్యాధిని ముందుగా గుర్తించడం చాలా ముఖ్యమన్నారు. బాధితుల్ని గుర్తించి వారికి క్రమం తప్పకుండా ఉచితంగా రక్త మార్పిడిని రాష్ట్ర ప్రభుత్వం అందిస్తుందన్నారు. రాష్ట్రంలోని 5 ఐసిహెచ్‌యస్ సెంటర్ల ద్వారా ముందస్తు వ్యాధి నిర్ధారణ పరీక్ష చేస్తున్నామన్నారు. వ్యాధి నిర్ధారణ అయిన వారికి ప్రభుత్వం ఉచితంగా చికిత్స, మందులు అందిస్తోందన్నారు.ఈ కార్యక్రమంలో ఏపీశాక్స్ ఏపీడీ ఇన్‌చార్జి డాక్టర్ కామేశ్వర ప్రసాద్, జాయింట్ డైరెక్టర్ డాక్టర్ ప్రసన్న, స్టేట్ ఇమ్యునైజేషన్ ఆఫీసర్ డాక్టర్ దేవి, హిమోఫీలియా సొసైటీ విజయవాడ చాప్టర్ కార్యదర్శి డాక్టర్ ఎన్వీఎస్వీ ప్రసాద్, సికిల్ సెల్ ఎనీమియా నోడల్ ఆఫీసర్లు, 5 ఐసిహెచ్‌యస్ సెంటర్ల నోడల్ ఆఫీసర్లు, డాక్టర్. రామచంద్రరాజు, డాక్టర్. వైడీ రామారావు, వైద్యులు, తదితరులు పాల్గొన్నారు.

ఉద్రిక్తంగా మున్సిపల్ ఎన్నిక

కౌన్సిలర్లు రాక వాయిదా పడ్డ సమావేశం

విశాలాంధ్ర-తిరువూరు: మున్సిపల్ ఎన్నికల్లో ఇరు పార్టీల ఆందోళనలతో తోపులాటలతో కౌన్సిలర్ల రాకపోవడంతో సోమవారం మున్సిపల్ చైర్మన్ ఎన్నికలు వాయిదా పడ్డాయి. 20 మంది కౌన్సిలర్లు ఉండగా కానీ కేవలం ఏడుగురు కౌన్సిలర్లు మాత్రమే హాజరు కావడంతో ఆర్డీవో కే మాధురి ఎన్నిక జరపటానికి 11 మంది సభ్యులు కావాల్సి ఉండగా ఏడుగురు మాత్రమే రావడంతో వాయిదా వేశారు. మంగళవారం ఇదే సమయానికి ఎన్నిక జరుగుతుందని ఆర్డీఓ తెలిపారు. టీడీపీ, వైసీపీ నాయకుల మధ్య ఘర్షణతో ఒకరిపై ఒకరు వాగ్వాదానికి తోపులాటకి దిగారు.

ఎన్ఫోర్స్‌మెంట్ దాడులు

విశాలాంధ్ర బ్యూరో మచిలీపట్నం : మచిలీపట్నం ఎక్సైజ్ స్టేషన్ పరిధిలో గూడూరు మండలం కొత్తపాలెంలో ఎక్సైజ్ అసిస్టెంట్ ఎన్ఫోర్స్‌మెంట్ కమిషనర్ వై. శ్రీనివాస చౌదరి ఆదేశాల మేరకు ఇన్స్పెక్టర్ పెజ వెంకటేశ్వరమ్మ ఆధ్వర్యంలో సిబ్బంది ఆకస్మిక దాడులు నిర్వహించారు. ఈ దాడుల్లో కట్టా శివగంగ అనే మహిళ నుండి 4.5 లీటర్ల నాటుసారాను స్వాధీన పరచుకొని కేసు నమోదు చేసి స్టేషన్‌కు అప్పగించారు. ఈ దాడుల్లో ఎస్ఐ ఎం. రామ శేషయ్య సిబ్బంది పాల్గొన్నారు.

కాంగ్రెస్ నియోజకవర్గ ఇన్‌చార్జ్ శిష్టా దత్తాత్రేయులు ఆకస్మిక మృతి

విశాలాంధ్ర-గుడివాడ : గుడివాడ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జ్ శిష్టా దత్తాత్రేయులు ఆకస్మిక మృతి చెందారు. హైదరాబాదులో ఆదివారం రాత్రి 9 గంటలకు తీవ్ర గుండెపోటుతో మరణించినట్లు తెలిపిన కుటుంబ సభ్యులు తెలిపారు. ప్రజల సందర్శనార్థం ఆయన మృతదేహాన్ని స్థానిక రాజేంద్రనగర్లోని ఆయన స్వగృహంలో ఉంచారు. శిష్టా ఆకస్మిక మృతి పట్ల పలువురు రాజకీయ నాయకులు దిగ్భ్రాంతిని వ్యక్తం చేశారు.

టిడ్కో గృహాల్లో పోలీసుల కార్డెన్ సర్చ్

విశాలాంధ్ర-గుడివాడ : గుడివాడ డిఎస్పి ధీరజ్ వినీల్ నేతృత్వంలో గుడివాడ మండలం మల్లాయిపాలెం శివారు టిడ్కో కాలనీలో సోమవారం తెల్లవారుజామున కార్డెన్ సెర్చ్ నిర్వహించారు. ఈ సెర్చ్‌లో గుడివాడ పట్టణ సి.ఐలు కొండపల్లి శ్రీనివాస్, చల్లా నాగప్రసాద్, తాలుకా సి.ఐ ఎస్.ఎల్.ఆర్ సోమేశ్వరరావుల ఆధ్వర్యంలో సబ్ డివిజన్ పరిధిలోని ఎస్సైలు, 100 మంది సిబ్బంది తనిఖీలు నిర్వహించారు. ధ్రువపత్రాలు లేని 27 బైక్‌లు, ఒక కారు, ఒక ఆటోను సీజ్ చేసినట్లు డీఎస్పీ తెలిపారు.

ఎంఆఎఫ్ కృష్ణాజిల్లా అధ్యక్షుడిగా విక్టర్ బాబు

విశాలాంధ్ర-పెదపారుపూడి : మంద కృష్ణ మాదిగ ఆదేశాల మేరకు ఎంఆఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు దేవరపల్లి భిక్షాలు ఆధ్వర్యంలో మాదిగ ఎంప్లాయిస్ ఫెడరేషన్ (ఎం ఈ ఎఫ్) కృష్ణాజిల్లా అధ్యక్షులుగా దేవరపల్లి విక్టర్ బాబు, ఉపాధ్యక్షులుగా జుజ్జువరపు అనిల్ కుమార్, ట్రెజరర్ గా రాచపూడి బాలస్వామి, వర్కింగ్ ప్రెసిడెంట్ గా ఉడుముల దుర్గారావు, గౌరవాధ్యక్షులుగా మేదర రమేష్, గౌరవ ముఖ్య సలహాదారుగా రావెళ్ల వరుణ కుమార్, లీగల్ అడ్వైజర్ గా అడ్డేపల్లి నిరంజన్ లను మచిలీపట్నం ఈశ్వర్ రెసిడెన్సి హోటల్లో ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు విక్టర్ బాబు సోమవారం తెలిపారు.

పార్టీ అభివృద్ధికి రామారావు సేవలు అభినందనీయం

పసుపులేటి రామారావు దంపతులకు సీపీఐ జిల్లా కార్యదర్శి దోనేపూడి శంకర్ సన్మానం

విశాలాంధ్ర-విజయవాడ: భారత కమ్యూనిస్టు పార్టీ ఏ కొండురూ మండలం రెండవ మహాసభ సందర్భంగా పార్టీ సీనియర్ నాయకులు పసుపులేటి రామారావు దంపతులను మండల కమిటీ ఆధ్వర్యంలో సోమవారం ఘన సన్మానం జరిగింది. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా కార్యదర్శి దోనేపూడి శంకర్, తూము కృష్ణయ్య, మేకల డేవిడ్, దాడి ఆదినారాయణ మాట్లాడుతూ తిరువూరు తాలూకు కమ్యునిస్ట్ ఉద్యమ నిర్మాత సుంకర వీరభద్రరావు, ,పసుపులేటి వెంకయ్య సహచరులతో పార్టీ అభివృద్ధికి ప్రజా సంఘాల నిర్మాణానికి రామారావు ఎనలేని సేవ చేశారని అభినందించారు.గొల్లమండల అటవీ బంజర ఆక్రమణ ఉద్యమంలో అహర్నిశలు పనిచేశారని భూ పంపిణీ జరిగే వరకు ఉద్యమ నిర్మాణంలో చివరివరకు నిలబడి పార్టీ ఇచ్చిన ప్రతి పిలుపులో వృద్ధాప్యాన్ని లెక్క చేయకుండా పనిచేశారని కడు పేదరికంలో ఉన్న ఇంటికి వచ్చిన పార్టీ నాయకులకు, కార్యకర్తలకు అందరికీ అతిథ్యమిచ్చి ఆదరించేవారని పార్టీకి చేసిన సేవలు కొనియాడారు. ఈ కార్యక్రమంలో కుటుంబ సభ్యులతో పాటు వివిధ రాజకీయ పార్టీ నాయకులు రామారావు అభిమానులు బంధుమిత్రులు, పార్టీ తిరువూరు నియోజకవర్గ కార్యదర్శి ఎస్ కె నాగుల్ మీరా, మండల కార్యదర్శి ముచ్చింతల వెంకటేశ్వరరావు, పంబి మోహన్ రావు,ఎస్కె కరీముల్లా, కోలా లక్ష్మీకాంతం, ఆరేపుల సంసోను, కొలిక పోగు కృష్ణ, వెంపాటి సత్యవతి తదితరులు పాల్గొన్నారు.

మైనార్టీలకు పెద్దపీట వేసింది వైఎస్ రాజశేఖర్‌రెడ్డి

విశాలాంధ్ర-విజయవాడ (వన్‌టౌన్): వైయస్ ఆర్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర మైనారిటీ సెల్ కార్యదర్శిగా ఇటీవల నియమితులైన షేక్ బాజీ షాహిద్ (బాజీ బాబా) కి వారి స్నేహితులు అన్సారి - అబ్బాస్ వైసీపీ నాయకులు కార్యకర్తలు కలిసి ఆదివారం నాడు స్థానిక 53వ డివిజన్ లో గల ఏ యస్ గ్రాండ్ ఫంక్షన్ హాల్ నందు ఆత్మీయ సత్కారం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి పార్టీ పిఎసి సభ్యులు, పశ్చిమ పార్టీ ఇంచార్జ్ వెలంపల్లి శ్రీనివాసరావు, నగర మేయర్ రాయన భాగ్యలక్ష్మి ముఖ్య అతిథులుగా పాల్గొని బాజీబాబాని సన్మానించారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి వెలంపల్లి మాట్లాడుతూ పశ్చిమ నియోజకవర్గానికి చెందిన మైనారిటీలకు పెద్దపీట వేసింది నాడు వైయస్ రాజశేఖర్ రెడ్డి నేడు జగన్ మోహన్ రెడ్డి అని కొనియాడారు. అబ్బదపు హామిలు ఇచ్చి గద్దెనెక్కి రెడ్ బుక్ రాజ్యాంగం అమలు చేస్తున్న కూటమి సర్కార్ పై పోరాటానికి వైసీపీ శ్రేణులు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. కోవిడ్ లాంటి క్లిష్ట సమయంలో కూడా ప్రజలకు సంక్షేమ పథకాలు ఇచ్చిన వ్యక్తి జగన్ మోహన్ రెడ్డి అని గుర్తుచేశారు. సూపర్ సిక్స్ ని అమలు చేయకుండా డ్రామాలు ఆడుతున్న వ్యక్తి చంద్రబాబు అని ఎద్దేవా చేశారు. పార్టీ నాయకులు అరెస్ట్ ల వల్ల వైయస్ ఆర్ కాంగ్రెస్ పార్టీ ని ఏదో చెయ్యాలని చుస్తే అది జరిగే పని కాదని హితవు పలికారు. ఎంతమందిని అరెస్ట్ చేసిన భయపడేది లేదని రెట్టింపు ఉత్సాహంతో పని చేస్తామన్నారు. పార్టీలకతీతంగా సంక్షేమ పథకాలు అందించిన వ్యక్తి జగన్ మోహన్ రెడ్డి అని కొనియాడారు. నేడు కూటమి ప్రభుత్వ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మాత్రం ఇతర పార్టీ వ్యక్తులకు పని చేయద్దు అని పిలుపునిచ్చారన్నారు. అధికారం వచ్చిన పది నెలలోనే ప్రజలలో కూటమి సర్కార్ పై తీవ్ర వ్యతిరేకత వచ్చిందన్నారు. ఈ సర్కార్ లో అభివృద్ధి సూన్యం అని, పశ్చిమలో చుస్తే మేము శంకుస్థాపన చేసి అభివృద్ధి చేసినవి ఇప్పుడు ప్రారంభిస్తున్నారని, ఏడాది అయినా అభివృద్ధికి ఒక్క రూపాయి కూడా కేటాయించలేదని దుయ్యబట్టరు. ఈ కార్యక్రమంలో వైసీపీ నాయకులు, మైనారిటీ నాయకులు పాల్గొన్నారు.

తెలంగాణ మద్యం పట్టివేత

విశాలాంధ్ర-గంపలగూడెం : తిరువూరు ఎక్సైజ్ స్టేషన్ పరిధిలోని గంపలగూడెం మండలం ఊటుకూరులో సోమవారం 78 తెలంగాణ మద్యం సీసాలు పట్టుకున్నారు. బైక్‌పై మద్యం రవాణా చేస్తున్న గుండ్ల శేషగిరిరావు, గుండ్ల ఎల్లమ్మలను అదుపులోకి తీసుకుని వారిపై కేసు నమోదు చేసి తిరువూరు కోర్ట్‌లో హాజరు పరచగా తిరువూరు మెజిస్ట్రేట్ రిమాండ్ విధించగా నూజివీడు సబ్ జైల్‌కు తరలించారు. మొబైల్ పెట్రోలింగ్ పార్టీ ఇన్‌చార్జ్ ఎస్ఐ సి హెచ్. వెంకటకుమార్, హెడ్ కానిస్టేబుల్, కె.కుటుంబరావు, కానిస్టేబుళ్లు ఎన్ వీరబాబు, బి.బాలకృష్ణ పాల్గొన్నారు.

విజయవంతంగా చికిత్స చేసిన అమెరికన్ ఆంకాలజీ ఇన్స్టిట్యూట్ (ఏఓఐ)

విశాలాంధ్ర-విజయవాడ (వన్‌టౌన్): దక్షిణాసియాలోని ప్రముఖ క్యాన్సర్ హాస్పిటల్ నెట్వర్క్ అయిన అమెరికన్ ఆంకాలజీ ఇన్స్టిట్యూట్ (ఏఓఐ), 61 ఏళ్ల రోగి వట్టివేల ఆదినారాయణకు గుంటూరులోని తమ కేంద్రంలో విజయవంతంగా చికిత్స అందించింది. ఈ రోగికి థైమోమాతో కూడిన మస్తీనియా గ్రావిస్ ఉన్నట్లు నిర్ధారణ అయింది. ఇది థైమస్ గ్రంథి (ఛాతీలో, రొమ్ము ఎముక వెనుక, గుండె పైన ఉంది)లోని కణితితో సంబంధం ఉన్న అరుదైన ఆటో ఇమ్యూన్ రుగ్మత. ఈ పరిస్థితికి కీలకమైన సూచికలుగా వాలిపోతున్న కనురెప్పలు మరియు బల్బార్ లక్షణాలు, మింగటంలో ఇబ్బంది వంటి లక్షణాలు అతనికి వున్నాయి. రైట్ వీడియో-అసిస్టెడ్ థొరాకోస్కోపిక్ సర్జరీ థైమెక్టమీ అనే మినిమల్లీ ఇన్వాసివ్ సర్జికల్ ప్రక్రియను రోగి చేయించుకున్నాడు, దీనిని గుంటూరులోని ఏఓఐ లో సర్జికల్ అంకాలజిస్ట్ డాక్టర్ ఫణీంద్ర కుమార్ నాగిసెట్టి నిర్వహించారు. ఈ అధునాతన సాంకేతికత రోగికి కనీస అసౌకర్యంతో థైమోమాను ఖచ్చితంగా తొలగించేలా చేసింది మరియు వేగంగా కోలుకోవడంలోనూ సహాయపడింది.

muthoot HOUSING FINANCE

ముత్తూట్ హౌసింగ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్

రిజిస్టర్ ఆఫీస్ : టిసి నం.14/2074-7, ముత్తూట్ సెంటర్, పున్నెన్‌రోడ్, తిరువనంతపురం-695 034, కార్పోరేట్ ఆఫీస్ : 12/ఎ 01, 13వ అంతస్తు, పరిణీ క్రెసెంజో, ప్లాట్ నం.సి38 & సి39, బంద్రా కుర్లా కాంప్లెక్స్-జి బ్లాక్ (ఈస్ట్), ముంబై-400051, ఇ-మెయిల్ ఐడి: authorised.officer@muthoot.com

డిమాండ్ నోటీసు

సెక్యూరిటైజేషన్ అండ్ రీకనస్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎసెట్స్ అండ్ ఎన్ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 యొక్క సెక్షన్ 13(2) కింద

ఇందుమూలంగా ఈ కింద పేర్కొనబడిన రుణగ్రహీత(లు), సహ-రుణగ్రహీత(లు), హామీదారు(లు)లకు తెలియజేయునది ఏమనగా... సంబంధిత నోటీసులు జారీ చేసిన వ తేదీ నుంచి 60 రోజుల్లోగా తాజా పర్చిన వడ్డీ, వ్యయాలు మరియు ఖర్చులతో పాటు కంపెనీకి బకాయి పడ్డ మొత్తాలను చెల్లించవలసిందిగా ముత్తూట్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్ ("ఎంహెచ్ఎఫ్‌సిఎల్") అధీకృత అధికారిగా ఈ దిగువ సంతకందారు సెక్యూరిటైజేషన్ మరియు రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ సెక్యూరిటీ ఇంట్రెస్ట్ యాక్ట్, 2002 కింద & సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 3తో చదువుకునే సెక్షన్ 13(12) కింద డిమాండ్ నోటీసులు జారీచేయడమైనది. మీకు ప్రత్యామ్నాయ సర్వీసుగా నోటీసు యొక్క ఈ ప్రచురణ. రుణం తిరిగి చెల్లించేందుకు ఎంహెచ్ఎఫ్‌సిఎల్‌కు రుణగ్రహీత(లు), సహ-రుణగ్రహీత(లు), హామీదారు(లు)ల ద్వారా ఈ కింద పేర్కొన్న ఆస్తి(లు) హామీగా పెట్టబడినవి.

వ. నం.	రుణగ్రహీత/సహ రుణగ్రహీత/ హామీదారు పేరు/రుణ ఖాతా సంఖ్య	ఎన్‌పీఏ తేదీ	డిమాండ్ నోటీసు తేదీ	బకాయి మొత్తం
1	లోన్ ఎక్కౌంట్ నెం. 11201119252 1. లగడపాటి రామకృష్ణ 2. లగడపాటి లక్ష్మి	01 మే-2025	06-మే-2025	05-మే-2025 నాటికి రూ.9,71,446.22/- (తొమ్మిది లక్షల డెబ్బైఒక్క వేల నాలుగు వందల నలభైఆరు రూపాయల ఇరవై రెండు పైసలు మాత్రమే)
	హామీగా పెట్టిన ఆస్తి(లు)/స్థిర ఆస్తి(లు) వివరాలు: కృష్ణా జిల్లా, విజయవాడ రిజిస్ట్రేషన్ జిల్లా, కంకిపాడు ఎస్ఆర్ఓ, పోరంకి గ్రామం, విజిటిఎం ఉడా ఎల్.పి.నం.2/98, ప్లాట్ నం.4, ఆర్.ఎస్.నం.349/1ఎ నందు గల 239 చదరపు గజాల విస్తీర్ణపు భూమి నుంచి 22 చదరపు గజాల అవిభాజ్య ఉమ్మడి వాటా యొక్క ఆస్తి మొత్తంగా. హద్దులు: తూర్పు: లింగం రవీంద్ర ఆస్తి-30 అ॥లు, దక్షిణం: ముళి శ్రీలత ఆస్తి-71.6 అ॥లు, పడమర: పంచాయతీ రోడ్డు-33 అ॥లు, ఉత్తరం: ప్లాట్ నం.3. బి షెడ్యూలు: పైన ఎ-షెడ్యూలు ఆస్తిలో "లక్ష్మీ నరసింహ నిలయం" పేరుతో గల గ్రూప్‌హౌస్‌లోని మూడవ అంతస్తులో గల ఫ్లాట్ నం.402, దగ్గరి డోర్ నం.7/105-11. హద్దులు: తూర్పు: ఓపెన్ టు స్కై, పడమర: మెట్లు & ఉమ్మడి కారిడార్, ఉత్తరం: ఓపెన్ టు స్కై, దక్షిణం: ఓపెన్ టు స్కై.			
2	లోన్ ఎక్కౌంట్‌నెం. MHFLPURVIJ000005013334 1. పెద్దిబోయిన క్రాంతి స్వరూప్ 2. పెద్దిబోయిన ఐశ్వర్యలక్ష్మి 3. పెద్దిబోయిన దుర్గాప్రసాద్	01 మే-2025	06-మే-2025	05-మే-2025 నాటికి రూ.16,79,236.28/- (పదహారు లక్షల డెబ్బైతొమ్మిది వేల రెండువందల ముప్పై ఆరు రూపాయల ఇరవై ఎనిమిది పైసలు మాత్రమే)
	హామీగా పెట్టిన ఆస్తి(లు)/స్థిర ఆస్తి(లు) వివరాలు: ఆంధ్రప్రదేశ్ ఎన్టీఆర్ జిల్లా (పూర్వ కృష్ణా జిల్లా), గుణదల ఎస్ఆర్ఓ పరిధులు, విజయవాడ రూరల్ మండలం, ప్రసాదంపాడు గ్రామం & గ్రామ పంచాయతీ, ఆర్ఎస్ నం.42/2 నందు 701 ఎస్ఎఫ్‌టి (ఉమ్మడి ఏరియా సహా) మరియు 20ఎస్ఎఫ్‌టి పార్కింగ్ ఏరియాతో 1వ అంతస్తులో ఫ్లాట్ నం.ఎఫ్ఎఫ్-3 కలిగియున్న "నవీన రెసిడెన్సీ" పేరిట ఆర్‌సిసి నివాసిత అపార్ట్‌మెంట్‌తోపాటు 361.4 చదరపు గజాలు స్థలం. ఇందులో 20 చదరపు గజాల విస్తీర్ణపు అవిభాజ్య వాటా ఆస్తి మొత్తంగా. హద్దులు: ఐటెమ్ నం.- హద్దులు: తూర్పు: వంగూరు అచ్యుతరామయ్య, ఇతరుల ద్వారా వదిలివేయబడిన 6 అ॥ల వెడల్పు బజారు, దక్షిణం: ఏలూరు కాలువ కట్ట, పడమర: సిఖా వెంకటేశ్వరరావు ఆస్తి, ఉత్తరం: కొల్లు భాగ్యలక్ష్మి మరియు ఇతరుల ఆస్తి. ఐటెమ్ నం.2: నవీన రెసిడెన్సీ 1వ అంతస్తు ఫ్లాట్ నం.ఎఫ్ఎఫ్-3 హద్దులు: తూర్పు: ఓపెప్ టు స్కై, దక్షిణం: ఫ్లాట్ నం.:ఎఫ్ఎఫ్4, పడమర: ఉమ్మడి బాల్కనీ, ఉత్తరం: బాల్కనీ.			
3	లోన్ఎక్కౌంట్‌నెం. MHFLCONVIJ000005005060 1. సయ్యద్ సర్దార్ బాషా, 2. సయ్యద్ మస్తాన్ పీరా 3. సయ్యద్ జహాంగీర్ బాషా	01 మే-2025	06-మే-2025	03-మే-2025 నాటికి రూ.13,64,854.65/- (పదమూడు లక్షల అరవైనాలుగు వేల ఎనిమిది వందల యాభైనాలుగు రూపాయల అరవైఐదు పైసలు మాత్రమే)
	హామీగా పెట్టిన ఆస్తి(లు)/స్థిర ఆస్తి(లు) వివరాలు: హామీగా పెట్టిన ఆస్తి(లు)/స్థిర ఆస్తి(లు) వివరాలు: ఎన్.టి.ఆర్. జిల్లా, విజయవాడ ఎస్ఆర్ఓ పరిధి, విజయవాడ రాజరాజేశ్వరిపేట ఏరియా, కంసాలిపేట, మున్సిపల్ వార్డ్ నం.49, బ్లాక్ నం.1, రెవెన్యూ వార్డ్ నం.8, ఎన్‌టిఎస్ నం.8, డి.నం.19-7-26/ఎ నందు 1490 ఎస్ఎఫ్‌టి నిర్మిత ప్రదేశంతో నిర్మాణంలో ఉన్న గ్రౌండ్ మరియు మొదటి అంతస్తు కలిగిన ఆర్‌సిసి పైకప్పు నివాసిత భవనంతోపాటు 84 చదరపు గజాల విస్తీర్ణపు భూమి యొక్క ఆస్తి మొత్తంగా. హద్దులు: తూర్పు: మున్సిపల్ రోడ్డు, పడమర: కుంచల వెంకటదుర్గారావు ఆస్తి, ఉత్తరం: వల్లెపు గోపీకృష్ణ ఆస్తి, దక్షిణం: మున్సిపల్ రోడ్డు.			

పైన పేర్కొన్న విధంగా రుణగ్రహీత, సహ-రుణగ్రహీత(లు) & హామీదారు(లు) ఎంహెచ్ఎఫ్‌సిఎల్‌కు బకాయి చెల్లించడంలో విఫలమైనట్లయితే పైన పేర్కొన్న హామీగా పెట్టిన ఆస్తిని స్వాధీనం చేసుకునే హక్కు ఎంహెచ్ఎఫ్‌సిఎల్ కలిగియున్నది. మొత్తంగా రుణగ్రహీతల నష్టాలు, ఖర్చు మరియు బాధ్యతలపై చట్ట ప్రకారం కంపెనీకి అందుబాటులో ఉన్న అటువంటి ఇతర చర్యలను తీసుకోబడతాయి.

ఎంహెచ్ఎఫ్‌సిఎల్ ముందస్తు అంగీకారం లేకుండా పైన పేర్కొన్న హామీగా పెట్టిన ఆస్తి(లు)ని విక్రయం, లీజు ద్వారా లేదా మరో విధంగా బదలాయించడం నుంచి సర్ఫేసీ చట్టం సెక్షన్ (13) లోని నిబంధనల కింద రుణగ్రహీత(లు), సహ-రుణగ్రహీత(లు), & హామీదారు(లు)లను నిషేధించడమైనది.

ప్రదేశం: కృష్ణా, తేదీ: 20 మే, 2025 సం/- అధీకృత అధికారి, ముత్తూట్ హౌసింగ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్ తరఫున

పేదలు, బడుగు, బలహీన వర్గాల పెన్నిధి నాసర్ వలీ

5వ వర్ధంతి సభలో వక్తలు

విశాలాంధ్ర-విజయవాడ (కృష్ణలంక) : పేదలు, బడుగు, బలహీన వర్గాల పాలిట పెన్నిధి, నగర సమస్యలను అసెంబ్లీ వరకు తీసుకు వెళ్లి వాటిని పరిష్కరించిన మహోన్నతుడు నాసర్ వలీ అని పలువురు వక్తలు పేర్కొన్నారు. స్థానిక చలసానినగర్‌లోని సిద్దెం కృష్ణారెడ్డి భవనం వద్ద నగర కమ్యూనిస్టు పార్టీ సీనియర్ నాయకులు మాజీ ఎమ్మెల్యే షేక్ నాసర్‌వలి 5వ వర్ధంతి సోమవారం ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా ఆయనకు నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన సీపీఐ 17, 18 డివిజన్ల ఇంచార్జ్, నగర సమితి సభ్యులు సంగుల పేరయ్య, 18వ డివిజన్ కార్యదర్శి అంబడిపూడి మోహన్‌కుమార్ పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం సీపీఐ 17వ డివిజన్ కార్యదర్శి సయ్యద్ సుభాని చేతుల మీదుగా పేదలకు మామిడి పండ్లు పంపిణీ చేశారు. అనంతరం పేరయ్య మాట్లాడుతూ ప్రజా సమస్యలు పరిష్కారంలో నాసర్‌వలీ చేసిన సేవలు, స్థానిక సమస్యలను అసెంబ్లీ స్థాయి వరకు తసుకువెళ్లి వాటిని పరిష్కరించిన తీరును వివరించారు. ఈ కార్యక్రమంలో కమ్యూనిస్టు పార్టీ సీనియర్ నాయకులు జల్లి చిన్నారావు, గుంజా గుజగోపాలం, 18వ డివిజన్ పార్టీ సహాయ కార్యదర్శి గుంజా క్రాంతికుమార్, కోశాధికారి పాశం ఆంజనేయులు, 17వ డివిజన్ సహాయ కార్యదర్శి తోట ప్రవీణ్, పొట్నూరి సూరిబాబు, కుంభా దుర్గారావు విజయ టాకీ్స సొసైటీ అసోసియేషన్ సభ్యులు, బ్రాంచ్ కమిటీ సభ్యులు మహంకాళి జగన్నాధం, షేక్ నజీర్, వేముల శ్రీను, సంగుల విజయకుమారి, వేముల ఝాన్సీ, పార్టీ సభ్యులు మేడిబోయిన వెంగళరావు, పల్లేటి చిన్న, నడింపల్లి అచ్చిబాబు, దారా దాసు, పార్టీ సానుభూతిపరులు పెద్ద ఎత్తున పాల్గొని ఈ కార్యక్రమాన్ని జయప్రదం చేశారు.

పంట కాల్వలకు నిధులు విడుదల

విశాలాంధ్ర-అవనిగడ్డ: నియోజక వర్గంలోని పంట కాలువల్లో తూటి కాడ, గుర్రపుడెక్క తొలగింపు పనులకు రూ.2, 25,09,000 మంజూరైనట్లు ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్ తెలిపారు. ఆపరేషన్ అండ్ మైంటెనెన్సు పనుల్లో భాగంగా విడుదలైన నిధుల వివరాలు సోమవారం ఆయన వివరించారు. ప్రాజెక్టు కమిటీ పరిధిలోని కేఈబీ కెనాల్ పరిధిలో ఆరు పనులకు రూ.26,85,000లు, డిస్ట్రిబ్యూటరీ కమిటీల పరిధిలో పది పనులకు రూ.49,34,000లు విడుదల అయినట్లు తెలిపారు. ఈ నిధులతో పీసీ, డీసీల పరిధిలోని ప్రధాన పంట కాలువలు కేఈబీ కెనాల్, దివి మెయిన్ కెనాల్, పెద్ద యాదర ఛానల్, కోడూరు ఈస్ట్ ఛానల్ డైరెక్ట్, నాగాయలంక సౌత్ ఛానల్ డైరెక్ట్ ప్రధాన పంట కాలువల్లో తూటి కాడ, గుర్రపు డెక్క తొలగింపు పనులు చేయనున్నట్లు తెలిపారు. ఈ నిధులు మంజూరు చేసిన మంత్రి నిమ్మల రామానాయుడుకు దన్యవాదాలు తెలిపారు. నీటి సంఘాల వారు ఈ పనులు ప్రారంభించాలని సూచించారు.

పుచ్చలపల్లి వర్ధంతి

విశాలాంధ్ర-కూచిపూడి : మొవ్వ మండలంలో సోమవారం దక్షిణ భారత కమ్యూనిస్టు ఉద్యమ నిర్మాత ప్రజల మనిషి 40వ వర్ధంతి వేడుకలు పలు గ్రామాల్లో నిర్వహించారు. చినముత్తేవి లోని సిపిఎం కార్యాలయంలో మండల కార్యదర్శి శీలం నారాయణరావు పర్యవేక్షణలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కాజ, నిడుమోలు తదితర గ్రామాలలో స్థానిక నాయకుల ఆధ్వర్యంలో నిర్వహించిన వేడుకలలోపలువురుజోహర్లు అర్పించారు..

20న భారీ ర్యాలీ

విశాలాంధ్ర-గుడివాడ : ఈ నెల 20వ తేదీన స్థానిక కొత్త మున్సిపల్ ఆఫీస్ దగ్గర నుండి ఆర్‌డివో కార్యాలయం వరకు భారీ ర్యాలీ నిర్వహించనున్నట్లు భవన నిర్మాణ కార్మిక సంఘం పట్టణ కార్యదర్శి రేపాని కొండ తెలిపారు. సోమవారం స్థానిక నీలమహల్ సెంటర్‌లో కార్మికులతో సమావేశం నిర్వహించారు. ర్యాలీలో భవన నిర్మాణ కార్మికులు పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో భవన నిర్మాణ కార్మిక సంఘం పట్టణ గౌరవ అధ్యక్షులు మండల సత్యనారా యణ, రాష్ట్ర వడ్డెర ఉత్తదారుల సంఘం పట్టణ కార్యదర్శి బత్తుల నాగరాజు, బండి శీను, భవన నిర్మాణ కార్మికులు పాల్గొన్నారు.

పుష్కరాలకు ప్రత్యేక బస్సులు

విశాలాంధ్ర-గుడివాడ : ఏపీఎస్ఆర్‌టీసి గుడివాడ డిపో నుండి తెలంగాణ రాష్ట్రం, కాళేశ్వరంలో జరుగుతున్న సరస్వతి నది పుష్కరాలకు ఈ నెల 15వ తేదీ నుండి 26 వరకు బస్సులు ఏర్పాటు చేసినట్లు మేనేజర్ జి.రాజేష్ సోమవారం తెలిపారు. బృందాలుగా ఏర్పడిన వారి వద్దకు బస్సులను పంపబడ తాయని, సూపర్ లగ్జరీ బస్సుకు ఒక్కొక్కరికి రూ.2,000 చార్జీ ఉంటుందన్నారు. వివరాలకు 9494759318, 9550062465, 7382903299లను సంప్రదించాలని మేనేజర్ కోరారు.

రైల్వే ఉద్యోగులకు మ్యాన్ ఆఫ్ ది మంత్ సేఫ్టీ అవార్డులు

విశాలాంధ్ర,విజయవాడ (గాంధీనగర్) : విధి నిర్వహణలో అప్రమత్తతో ఉంటూ రాబోతున్న ప్రమాదాన్ని తక్షణం గుర్తించి సకాలంలో స్పందించి చర్యలు తీసుకున్న విజయవాడ డివిజన్‌లోని ఇద్దరు ఉద్యోగులకు దక్షిణ మధ్య రైల్వే జనరల్ మేనేజర్ "మ్యాన్ ఆఫ్ ద మంత్" సేఫ్టీ అవార్డులను జీఎం అరుణ్‌కుమార్ జైన్ అందజేశారు. సోమవారం రైల్ నిలయం నుండి ప్రిన్సిపల్ హెడ్స్ ఆఫ్ డిపార్ట్‌మెంట్స్-ఆరు డివిజనల్ రైల్వే మేనేజర్లు (డిఆర్ఎంలు) కార్యాలయాల నుంచి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమావేశంలో పాల్గొన్నారు. జీఎం ప్రధానంగా భద్రతపై దృష్టి మెరుగుకు ఫీల్డ్ సిబ్బందితో మరింత పరస్పర చర్య చేయాలని అధికారు లను ఆదేశించారు. రైలు సర్వీసుల భద్రతకు అత్యధిక ప్రాధా న్యత ఇవ్వాలని డివిజనల్ రైల్వే మేనేజర్లందరికీ సూచిం చారు. అనంతరం డివిజన్‌లో సేఫ్టీ అవార్డులను పొందిన వారిని అభినందించారు. గన్నవరంలో ముందుగా స్టేబుల్ చేయబడినప్పుడు లోడ్ చేసిన గూడ్సు 21వ వ్యాగన్ నుండి చమురు లీకేజి అవుతున్న విషయం ఆపరేటింగ్ విభగానికి చెందిన జె.దుర్గాప్రసాద్ గుర్తించి సంబంధింది అధికారు లకు సమాచారం ఇచ్చి ప్రమాదం జరగకుండా కాపాడినం దుకు ఈ అవార్డులు అందుకున్నారు. అవార్డులు పొందిన వారిని విజయవాడ డిఆర్ఎం నరేంద్ర ఎ పాటిల్ అభినందించారు.

వర్షపు నీరు రోడ్డుపైన నిలిస్తే చర్యలు : కమిషనర్

విశాలాంధ్ర-విజయవాడ కార్పొరేషన్ : నగర రోడ్లపై వర్షపు నీరు నిలిస్తే సంబందిత అధికారులు, సిబ్బందిపై చర్యలు తప్పవని నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర ఆదేశించారు. కమిషనర్ పర్యటనలో భాగంగా సోమవారం బెంజ్‌సర్కిల్, డివి మేనర్ రోడ్, జమ్మిచెట్టు సెంటర్, రమేష్ హాస్పిటల్ రోడ్, నిర్మలా కాన్వెంట్ ప్రాంతాల్లో పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఒక ప్రాంతంలో డీసిల్టింగ్ చేసినప్పుడు కేవలం సైడ్ డ్రెయిన్లనే కాకుండా కలువ గట్లలో కూడా డీసిల్టింగ్ చేసి పూర్తి స్థాయిలో వ్యర్థాలు, పూడికలు లేకుండా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఇంజినీరింగ్ సిబ్బంది క్షేత్రస్థాయి నుండి పైస్థాయి వరకు సమన్వయంతో పని చేసి ప్రజలకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా ఉత్తమ విధానాలతో సమస్యలను అధిగమించాలని, చీఫ్ ఇంజనీర్ ప్రతిరోజు క్షేత్రస్థాయి సిబ్బంది నుండి సమస్యలు సేకరించి, నివేదికను సమర్పించాలని ఆదేశించారు. ఈ పర్యటనలో సీఈ శ్రీనాథ్‌రెడ్డి, సీపీపీ సంజయ్‌రత్నకుమార్, ఇన్చార్జ్ సీఎంవోహెచ్ డా.గోపాలకృష్ణనాయక్, ఎస్ఈలు సత్యకుమారి, సత్యనారాయణ, అమృత్ జేడీ డా.లత, యూసీడీ పీవో వెంకటసత్యనారాయణ, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లు, సిటీ ప్లానర్లు, సిబ్బంది పాల్గొన్నారు.

మీకోసంకు 7 అర్జీలు

విశాలాంధ్ర-కూచిపూడి : మొవ్వ తహశీల్దార్ కార్యాలయంలో సోమవారం ప్రజాసమస్యల పరిష్కార వేదికలో ఏడుగురు దరఖాస్తులు చేసినట్లు తహశీల్దార్ కే మస్తాన్ తెలిపారు. వాటిల్లో నలుగురు ఇళ్ల స్థలాలకు, ఇద్దరు రేషన్ కార్డులకు, ఒకరు సర్వేకు వినతులు ఇచ్చారని వివరించారు.

విద్యార్థులకు ఆటల పోటీలు

విశాలాంధ్ర-పెదపారుపూడి : మండలంలోని యలమర్రు గ్రంథాలయంలో విద్యార్థులకు మ్యూజికల్ చైర్, మ్యాథ్ పజిల్స్ మరియు టేబుల్స్ శిక్షణ ఇస్తూ క్యారమ్స్ గేమ్స్ ఆడించడం జరిగిందని గ్రంథాలయ అధికారిణి జె. విజయలక్ష్మి ఒక ప్రకటనలో సోమవారం తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక పాఠశాల విద్యార్థులు పాల్గొన్నారు.

అగ్ని ప్రమాదం నివారణ చర్యలు తీసుకోవాలి : మేయర్

విశాలాంధ్ర-విజయవాడ కార్పొరేషన్ : అగ్ని ప్రమాదం నివారణ చర్యలు ప్రతి ఒక్కరు తీసుకోవాలని నగర మేయర్ రాయన భాగ్యలక్ష్మి అన్నారు. కార్పొరేషన్ ప్రధాన కార్యాలయంలో అగ్నిమాపక సిబ్బంది అగ్ని ప్రమాదాల బారిన పడకుండా ఉండేందుకు, ప్రమాదం జరిగినప్పుడు ఎలాంటి చర్యలు తీసుకోవాలి వంటి విషయాలపై సోమవారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రజలను ప్రమాదం నుంచి కాపాడేందుకు ప్రమాదంలోకి దూసుకు వెళ్లే ఫైర్ సిబ్బంది సేవలు ప్రశంసనీయమని, పనిచేసే కార్యాలయంలో, ఇంట్లో అగ్ని ప్రమాదం జరగకముందు, తరువాత తీసుకోవాల్సిన చర్యలు మార్క్ డ్రిల్ ద్వారా వీఎంసి సిబ్బందికి తెలియ చేయడం ద్వారా అగ్ని ప్రమాదం జరిగినప్పుడు ప్రాణాలను ఎలా కాపాడుకోవాలని అవగాహన కలిగిందన్నారు. అనంతరం కమిషనర్ ధ్యానచంద్ర మాట్లాడుతూ అగ్ని ప్రమాదం జరిగితే సమయస్ఫూర్తితో వ్యవహరించాలని, వీఎంసీ రికార్డు కీపర్, సిబ్బంది తెలుసుకుని ప్రమాదానికి ముందే చర్యలు తీసుకునే అవగాహన వాళ్ళకు ఉండాలన్నారు. సిబ్బంది కూడా వారి కుటుంబ సభ్యులతో ఈ విషయాలను పంచుకుంటూ అగ్నిప్రమాదం జరగకుండా ప్రతి ఒక్కరికి అవగాహన కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో అగ్ని ప్రమాదం జరిగినప్పుడు ఫైర్ అలారం ద్వారా వచ్చే ధ్వని విన్న వెంటనే సిబ్బంది బయటికి వచ్చేయాలని, గదిలో పొగలు కమ్మేస్తే పాకుకుంటూ బయటికి రావాలని, భవనంలో కింద వైపు మంటలు వ్యాపిస్తే డాబా పైకి వెళ్లాలని, డాబా పైకి ఎక్కిన బాధితులను ఫైర్ సిబ్బంది నిచ్చెన, తాడు ద్వారా మోసుకుంటూ ఎలా తీసుకు వస్తారు, ఫైర్ ఇంజన్ ద్వారా మంటలనార్పి అంబులెన్స్ ద్వారా దగ్గరలోని హాస్పిటల్‌కి చేర్చే తదితర విషయాలను సిబ్బందికి చూపించారు. ఈ మోక్ డ్రిల్‌లో నగర డిప్యూటీ మేయర్‌లు దుర్గ, శైలజరెడ్డి, కార్పొరేటర్లు అపర్ణ, లలిత, రామ్మోహన్, తిరుపతమ్మ, అడిషనల్ కమిషనర్ డా.చంద్రశేఖర్, సీఈ శ్రీనాథ్‌రెడ్డి, డీసీ సృజన, ఎస్ఈ సత్యకుమారి, వీఎంసి రీజినల్ ఫైర్ ఆఫీసర్ వెంకటేశ్వర్రావు, జిల్లా ఫైర్ ఆఫీసర్ డి.మాల్యాద్రి, స్టేషన్ ఫైర్ ఆఫీసర్ రాజా, ఎన్టీఆర్ జిల్లా ఫైర్ ఆఫీసర్ శంకర్‌రావు, ఎస్ఎఫ్‌వోలు నరేష్, గౌతమ్, శ్రీనివాసరావు, సిబ్బంది పాల్గొన్నారు.

శ్రీనాగలక్ష్మి అమ్మవారి ఆలయంలో ఏపి అడ్వకేట్ జనరల్ ప్రత్యేక పూజలు

విశాలాంధ్ర-కంచికచర్ల: ఆంధ్రప్రదేశ్ అడ్వకేట్ జనరల్ దమ్మాలపాటి శ్రీనివాసరావు కంచికచర్ల శ్రీ నాగలక్ష్మి అమ్మవారి దేవాలయంలో ప్రత్యేక పూజలు చేశారు. స్థానిక వసంత కాలనీలోని శ్రీమహా విష్ణు సమేత శ్రీనాగలక్ష్మి అమ్మవారి కళ్యాణ ఉత్సవ కార్యక్రమం సోమవారం అద్యంతం కన్నుల పండుగగా జరిగింది. అడ్వకేట్ జనరల్ శ్రీనివాసరావు, ఆయన సతీమణి నాగలక్ష్మి దంపతుల స్వగ్రామం కంచికచర్ల. అడ్వకేట్ జనరల్ శ్రీనివాసరావు, ఆయన సతీమణి నాగలక్ష్మి దంపతులకు నిర్వాహక కమిటీ ఆలయ మర్యాదలతో ఘన స్వాగతం పలికారు.

నేడు తిరంగా ర్యాలీని జయప్రదం చేయండి

విశాలాంధ్ర-పెదకాకాని : పహల్గాం ఉగ్రదాడికి ప్రతీకారంగా భారత్ చేపట్టిన ఆపరేషన్ సిందూర్ విజయోత్సవాన్ని పురస్కరించుకుని మన సైనికులకు మద్దతుగా మంగళవారం సాయంత్రం 4 గంటలకు పెదకాకాని మండలం పరిషత్ కార్యాలయం నుంచి కాకాని శివాలయం రోడ్డు వరకు తిరంగా ర్యాలీ నిర్వహించనున్నట్లు టీడీపీ నాయకులు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ ర్యాలీకి ముఖ్యఅతిథిగా పొన్నూరు నియోజకవర్గ శాసనసభ్యులు ధూళిపాళ్ళ నరేంద్రకుమార్ పాల్గొంటారని వెల్లడించారు. మండలంలోని టీడీపీ, జనసేన, బీజేపీ రాష్ట్ర, జిల్లా, నియోజకవర్గం, మండలం, గ్రామ నాయకులు, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, వార్డు మెంబర్లు, పార్టీల అనుబంధ కమిటీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు ఈ ర్యాలీలో పాల్గొనాలని వారు పిలుపునిచ్చారు.

నందిగం సురేష్‌కు రిమాండ్

విశాలాంధ్ర-మంగళగిరి : టీడీపీ కార్యకర్తపై దాడి కేసులో అరెస్టు అయిన వైసీపీ మాజీ ఎంపీ నందిగం సురేష్‌కు మంగళగిరి కోర్టు జూన్2 వరకు రిమాం డ్ విధించింది. పోలీసులు సురేష్‌ను గుంటూరు జైలుకు తరలించారు. ఇసుకపల్లి రాజుపై దాడి చేశారనే ఆరోపణలతో సురేష్‌ను ఆదివారం తుళ్లూరు పోలీసులు అరెస్టు చేశారు. వైద్య పరీక్షల అనంతరం మంగళగిరి కోర్టులో ప్రవేశపెట్టగా న్యాయస్థానం 14 రోజులు రిమాండ్ విధించింది.

సినిమాల ప్రదర్శన నిలిపివేస్తే ఎలా?

- మాఏపి వ్యవస్థాపకులు దిలీప్‌రాజా

విశాలాంధ్ర - తెనాలి : రెండు తెలుగు రాష్ట్రాల్లో జూన్ 1 నుండి సినిమా ప్రదర్శనలు నిలిపి వేయాలని ఎగ్జిబిటర్లు తాజాగా నిర్ణయం తీసుకోవడం పట్ల మా-ఏపి వ్యవస్థాపకులు సినీదర్శకుడు దిలీప్ రాజా తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. మా-ఏపి కార్యాలయంలో సోమవారం విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ సినీ పరిశ్రమ పెద్దలు, సినిమా ఎగ్జిబిటర్లతో చర్చలు జరపాల్సిం దిగా ఆయన కోరారు. అద్దెలపై కాకుండా పర్సెంటేజీలు చెల్లిస్తేనే ఇకపై సినిమాలను ప్రదర్శిస్తామనే ఎగ్జిబిటర్ల డిమాండ్‌పై ఇరువర్గాలతో సంప్రదించి సమస్యకు పరిష్కారమార్గాన్ని చూపాలని మనవి చేశారు. నిర్మాతల్లో అందరూ స్వయంగా తమ సినిమాలను విడుదల చేసుకోలేరని ఆయన పేర్కొన్నారు. ఇప్పటికే చిన్న సినిమాలకు థియేటర్లు లభించక ఓటీటీ ప్లాట్‌ఫామ్ ఆంక్షలు తట్టుకోలేక నిర్మాతలు మానసిక ఆందోళనలో ఉన్నారని అన్నారు. తెలుగు రాష్ట్రాల ప్రభుత్వాలు చొరవ తీసుకుని మధ్యవర్తిత్వం చేసి న్యాయబద్ధంగా పరి ష్కారం చేయడం సముచితమని దిలీప్‌రాజా అభిప్రాయపడ్డారు. ఇప్పటికే ప్రేక్ష కులు టీవీలకు అతుక్కుపోయినందు వలన థియేటర్లకు వచ్చే ప్రేక్షకుల సంఖ్య గణనీయంగా తగ్గిందన్నారు. జూన్ 1 నుండి సినిమా ప్రదర్శనలను బంద్ చేస్తే ప్రేక్షకులు పూర్తిగా థియేటర్లను మర్చిపోయేప్రమాద ముందన్నారు. కార్యక్రమంలో మా-ఏపి సభ్యులు అమీర్‌చౌదరి, బసవరత్న పాల్గొన్నారు.

మన దేశ పోరాట పటిమను చాటారు

విశాలాంధ్ర - పెదకూరపాడు : క్రోసూరు మండల కేంద్రంలో ఆపరేషన్ సిందూర్ తో మన దేశ పోరాట పటిమను చాటిచెప్పిన సైనిక దళాలకు సంఘీభావంగా కూటమి నాయకులతో తిరంగా ర్యాలీ నిర్వహించారు. పెదకూరపాడు ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో నరసరావుపేట ఎంపీ లావు శ్రీకృష్ణదేవరాయలు, నియోజకవర్గ పరిశీలకులు నల్లపాటి రాము , గుంటూరు మిర్చి యార్డ్ మాజీ చైర్మన్ వెన్నా సాంబశివారెడ్డి, టిడిపి నేతలు ఏపూరి నాగేశ్వరరావు, పరుచూరి నాని, ఎస్ కే భాష, రామకృష్ణ చలపతిరావు తదితరులు పాల్గొన్నారు.

సీపీఐ నాయకులు నన్నపనేని వెంకటేశ్వరరావుకు నివాళి

విశాలాంధ్ర - మంగళగిరి : సీపీఐ సీనియర్ నాయకులు నన్నపనేని వెంకటేశ్వరరావు కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతూ ఆదివారం రాత్రి విశాఖపట్నంలో మృతి చెందారు. పెదవడ్లపూడి గ్రామంలో సీపీఐ కార్యాలయ నిర్మాణానికి ఎంతగానో తోడ్పాటు అందించారని సీపీఐ నాయకులు తెలిపారు. ఆయన మృతికి సీపీఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి ముప్పాళ్ల నాగేశ్వరరావు, రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జంగాల అజయ్‌కుమార్‌లు ఒక ప్రకటనలో సంతాపం తెలియజేశారు. సీపీఐ నియోజక వర్గ కార్యదర్శి చిన్ని తిరుపతయ్య, మండల కార్య దర్శి జాలాది జాన్‌బాబు, పట్టణ కార్యదర్శి అన్న వరపు ప్రభాకర్, రైతు సంఘం మాజీ నాయకులు భావన శ్రీనివాస రావు, జవ్వాది సాంబశివరావు, ఆవుల బసవపున్నయ్య, రత్నాంజలి, సైకం శివయ్య, గుడిమెట్ల శివకుమారి, బండారు రాజారావు, నాగళ్ళ వెంకట్రావు వెంకటేశ్వరరావు కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.

పార్కుల్లో అభివృద్ధి పనులు చేపట్టాలి

విశాలాంధ్ర - గుంటూరు కలెక్టరేట్ : గుంటూరు నగరపాలక సంస్థ పరిధిలోని పార్కుల్లో అభివృద్ధి పనులను త్వరితగతిన చేపట్టాలని నగర కమిషనర్ పులి శ్రీనివాసులు ఇంజినీరింగ్ అధికారులకు స్పష్టంచేశారు. నగరంలోని శ్యామలానగర్, చౌడవరం, పొత్తూరు తదితర ప్రాంతాల్లో కమిషనర్ సోమవారం పర్యటించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ శ్యామలా నగర్ పార్క్‌లో వాకింగ్ ట్రాక్, ఓపెన్ జిమ్ ఎక్విప్మెంట్ల మరమత్తులను టెండర్ ఓపెన్ కాగానే పనులు చేపట్టాలని డీఈఈను ఆదేశించారు. పార్కుల్లో పచ్చదనం పెంపుకు ఉద్యానవన విభాగ సిబ్బంది ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. పలు ప్రాంతాల్లో పారిశుధ్య పనులను పరిశీలించి, నూరుశాతం ఇంటింటి చెత్త సేకరణ చేయడం ద్వారా ప్రధాన ప్రాంతాల్లో బ్లాక్ స్పాట్స్ లేకుండా చేయవచ్చని, అందుకు పిన్ పాయింట్‌గా పారిశుధ్య పనులు జరిగేందుకు సచివాలయం పరిధిలో కార్మికుల హాజరు, పనితీరు, పారిశుధ్యం పూర్తిగా శానిటేషన్ కార్యదర్శి బాధ్యత వహించాలని అన్నారు. ఇన్‌స్పెక్టర్లు, ఎస్ఎస్‌లు మధ్యాహ్నం సమయంలో కార్మికులు డ్రైన్లు శుభ్రం చేసేలా పర్యవేక్షణ చేయాలని ఆదేశించారు. పర్యటనలో డీఈఈ శ్రీనివాసరావు, టీపీఎస్‌లు, ఏఈలు, శానిటరీ ఇన్‌స్పెక్టర్లు, సచివాలయ కార్యదర్శులు పాల్గొన్నారు.

మండల పరిషత్ ఉపాధ్యక్షుడిగా రాము ఏకగ్రీవ ఎన్నిక

విశాలాంధ్ర - దుగ్గిరాల : దుగ్గిరాలలో మండల పరిషత్ ఉపాధ్యక్షుడిగా మంచికలపూడి ఎంపీటీసీ సభ్యులు మరీదు రాము ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు మండల పరిషత్ కార్యాలయంలో సోమవారం మండల పరిషత్ ఉపాధ్యక్షుల ఎన్నికను ఎన్నికల అధికారి శంకర్ నిర్వహించారు. మండలంలో 18 మంది ఎంపీటీసీలుగాను 9 మంది తెలుగుదేశం పార్టీ ఎంపీటీసీలు హాజరయ్యారు. సమావేశానికి వారం సరిపోవడంతో ఎన్నిక జరిపారు. వైయస్సార్సీపి ఎంపీటీసీలు హాజరు కాలేదు.తెలుగుదేశం ఎంపీటీసీ మరీదు రామయ్య పేరును తుమ్మపూడి ఎంపీటీసీ వాసిరెడ్డి లక్ష్మీదేవి ప్రతిపాదించగా ఈమని ఎంపిటిసి సాయి చైతన్య బలపరిచారు.పోటీలో రామయ్య ఒక్కరే ఉండడంతో మెజార్టీ ఎంపిటిసిలు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. రామయ్య ఎన్నికైనట్లు ఎన్నికల అధికారి ప్రకటించి ధ్రువీ కరణ పత్రాన్ని అందజేశారు. ఎన్నికల అధికారి శంకర్, ఎంపీడీవో శ్రీనివాసరావు,ఎంపీపీ షేక్ జబిన్ పుష్పగుచ్ఛం అందజేసి, రామయ్యను అభినందించి సన్మానించారు. మండల పార్టీ అధ్య క్షురాలు కేసనేని శ్రీ అనిత, మాజీ ఎం పీపీలు వెనిగళ్ళ శ్రీకృష్ణ ప్రసాద్,ఉన్నం ఝాన్సీ రాణి, డీసీ చైర్మన్ జి. అనిల్ కుమార్,ఎంపీటీసీల అశో క్ యాదవ్, మధుబాబు, సాయికృష్ణ, శివ కుమా ర్,నాయకులు,అధికారులు రామయ్యను అభినందించారు.

క్రమశిక్షణ, పట్టుదలతో లక్ష్యాలను సాధించవచ్చు

విశాలాంధ్ర - ప్రత్తిపాడు : క్రమశిక్షణ, పట్టుదల ఉంటే జీవితంలో అనుకున్న లక్ష్యాన్ని సాధించవచ్చునని దళిత బహుజన ఫ్రంట్ జాతీయ అధ్యక్షులు కొరివి వినయ్ కుమార్ అన్నారు. గుంటూరు రూరల్ మండలం అం కి 'రెడ్డిపాలెం సమతా నగర్'లో ల్యాంప్ సంస్థ ఆధ్వ ర్యంలో 'యువ విద్యార్థుల శిక్షణా శిబిరం' మూడు రోజుల పాటు జరిగింది. చివరి రోజు సోమవారం ముగింపు శిక్షణ శిబిరంలో కొరివి వినయ్ కుమార్ మాట్లాడుతూ చదువుకొనే ప్రతి విద్యార్థి అంబేద్కర్ ఆలోచనా విధానం కలిగి ఉండాలన్నారు. కార్యక్రమానికి అధ్యక్షత వహిం చిన ల్యాంప్ సంస్థ డైరెక్టర్ కొండపల్లి స్టాల్మన్ పాల్ మాట్లాడుతూ చదువుకొనే ప్రతిఒక్కరూ మహనీయులను ఆదర్శంగా తీసుకొని జీవితం లో ఉన్న స్థితి నుంచి ఉన్నతమైన స్థితిలోకి రావాలని ఆకాంక్షించారు. ప్రముఖ వ్యక్తిత్వ వికాస నిపుణులు ప్రత్యూష సుబ్బారావు మాట్లాడుతూ ప్రతిఒక్కరూ తన మనసుని నియంత్రణలో ఉం చుకోవాలని సూచించారు. జాస మాసపత్రిక ఎడిటర్ ఎన్‌జే విద్యాసాగర్ మాట్లాడుతూ విద్యా ర్థికి మార్కులు కొలమానం కాదని, తక్కువ చదువు చదివిన చాలా మంది మేధావులు ప్రపం చాన్ని శాసించారని ప్రతిఒక్కరూ పుస్తక పరి జ్ఞానం కలిగి ఉండాలని, అనుకున్న లక్ష్యాన్ని సాధించే వరకు విశ్రమించ కూడదని చెప్పారు. ఈ కార్యక్రమంలో మద్దు అంకయ్య, కొండపల్లి విల్సన్, విప్పర్ల విజయభాస్కర్, ప్రొఫెసర్ శేషుబాబు, ల్యాంప్ సంస్థ కోఆర్డినేటర్ షేక్ బాజీ, అంబేద్కర్ ఆలోచనా వేదిక సమతా నగర్ సభ్యులు దొడ్డా నాగమల్లిరాజు, నూతలపాటి సుబ్బారావు, దొడ్డా రాజేంద్ర ప్రసాద్, తురకా మంగయ్య పాల్గొన్నారు.

1000 మందికి మజ్జిగ పంపిణీ

విశాలాంధ్ర - మంగళగిరి : శ్రీ గంగా భగీరథ సగ ర సంక్షేమ సం ఘం, శ్రీ కాశీ అన్న పూర్ణేశ్వరి సేవ ట్రస్ట్ సంయుక్త ఆధ్వర్యంలో మంగళగిరి గౌతమ బుద్ధ రోడ్డు వద్ద శ్రీ గంగా భగీరథ సగర సం క్షేమ సంఘం కార్యాలయ ప్రాంగణంలో ఆ సంఘం అధ్యక్షులు పండేటి సాంబశివరావు నేతృత్వంలో ఏర్పా టు చేసిన చలివేంద్రం వద్ద సోమవారం 1000 మం దికి ఉచిత మజ్జిగ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సంఘం అధ్యక్షులు పండేటి సాంబశివరావు మాట్లాడు తూ రాష్ట్ర అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తున్న ముఖ్య మంత్రి చంద్రబాబు నాయుడు, మంత్రి, స్థానిక శాసనసభ్యులు నారా లోకేష్ స్ఫూర్తితో వేసవి సేవ్యం లో చలివేంద్రం ఏర్పాటు చేయడం జరిగిందని, ప్రతి సోమవారం 1000 మందికి ఉచిత మజ్జిగ పంపిణీ జరుగుతుందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎన్.ప్రసాద్, కర్నాటి శివ సత్యనారా యణ, దుంపల సోములు, పంచాల శివన్నారాయణ, పెరుమళ్ళ సుబ్రహ్మణ్యం, కె.శ్రీనివాసరావు, పి.కోటేశ్వ రరావు, యు.మురహరి, సయ్యద్ కాలేషా, బి.మధు, ఎన్.నాగరాజు, ఆర్.వీర రాఘవులు, ఎన్.గోపాలకృష్ణ, పి.శ్రీనివాసరావు పాల్గొన్నారు.

మండల వైస్‌ఎంపీపీగా సువార్తమ్మ

విశాలాంధ్రం-నరసరావుపేట : నరసరావుపేట మండల వైస్ ఎంపీపీ గా ఎన్నికైన సువార్తమ్మ అధికారుల నుండి ధృవీకరణ పత్రం అందుకున్నారు. కార్యక్రమంలో నరసరావుపేట ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవిందబాబు, టీడీపీ సీనియర్ నాయకులు కొల్లి బ్రహ్మయ్య, రాష్ట్ర గ్రంథాలయ చైర్మన్ గోనుగుంట్ల కోటేశ్వరరావు, పులిమి రామిరెడ్డి తదితర టీడీపీ పార్టీ నేతలు పాల్గొన్నారు.

జనసేన సభ్యత్వ కిట్ల పంపిణీ

విశాలాంధ్ర - పెదకూరపాడు : మండల పరిధిలోని పాటిబండ్ల గ్రామ జనసేన పార్టీ ఆధ్వర్యంలో సభ్యత్వాలు పూర్తి చేసుకున్నవారికి జనసేన సభ్యత్వ కిట్లను సోమవారం అందజేశారు. పవన్ కళ్యాణ్ ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన జనసేన సభ్యత్వ కిట్లు సభ్య త్వం చేసుకున్న వారికి పంపిణీ చేయడం జరిగిందని నాయకులు తెలిపారు. కాశిపాడు గ్రామ పార్టీ అధ్యక్షులు కొత్త శెట్టి వేదాద్రి, గుల్లపల్లి హనుమంతరావు, సచ్చు వెంకటేశ్వరరావు, యద్దనపూడి గోపి, జనసేన నాయకులు పాల్గొన్నారు.

మేయర్‌ను కలిసిన ఫైర్ సర్వీసెస్ డైరెక్టర్

విశాలాంధ్ర- గుంటూరు కలెక్టరేట్ : డైరెక్టర్ ఆఫ్ ఫైర్ సర్వీ సెస్ పి.వెంకట రమణ నగర మేయర్ కోవెల మూడి రవీంద్రను నగర పాలక సంస్థలోని ఆయన ఛాంబర్‌లో సోమవారం మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేసి అభినందించారు.

మినీ మహానాడులో ఎమ్మెల్యే చదలవాడ

విశాలాంధ్ర - నరసరావుపేట : తెలుగువారి ఆరాధ్య దైవం స్వర్గీయనందమూరి తారక రామారావు జయంతి ఉత్సవాల సందర్భంగా ఆయన చేసిన సేవలను స్మరించుకుంటూ నరసరావుపేట నియోజకవర్గం పట్టణంలోని భువనచంద్ర టౌన్ హాల్ లో తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో మినీ మహానాడు కార్యక్రమన్ని సోమవారం నిర్వహించారు. ఈ కార్యక్రమనికి నరసరావుపేట శాసనసభ్యులు డాక్టర్ చదలవాడ అరవింద బాబు, రాష్ట్ర గ్రంథాలయాల చైర్మన్ గోనుగుంట్ల కోటేశ్వరరావు, రాష్ట్ర టెక్నాలజీ సర్వీసెస్ చైర్మన్ మన్నవ మోహన కృష్ణ, రాష్ట్ర కార్యదర్శి నల్లపాటి రామచంద్ర ప్రసాద్, మాజీ మునిసిపల్ చైర్మన్ సుబ్బరాయ గుప్తా పాల్గొన్నారు. ఎన్టీఆర్, స్వర్గీయ కోడెల శివప్రసాద్ రావు విగ్రహలకు పూల మాలల వేసి నివాళులర్పించారు. ఈ నెల 27,28,28 తేదీలలో తెలుగుదేశం పార్టీ ప్రతిష్ఠాత్మకంగా కడపలో నిర్వహించనున్న మహానాడు కార్యక్రమనికి నరసరావుపేట నియోజకవర్గం నుండి తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని చదలవాడ అరవింద బాబు కోరారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ పరిధిలోని రాష్ట్ర, జిల్లా, నియోజక వర్గ నాయకులు, కార్యకర్తలు, మహిళలు అభిమానులు పాల్గొన్నారు.

ఓవర్ హెడ్ ట్యాంక్ శంకుస్థాపన

విశాలాంధ్ర -పెదకూరపాడు : అచ్చంపేట మండల పరిధిలోని తాళ్లచెరువు గ్రామంలో ఓవర్ హెడ్ ట్యాంక్ శంకుస్థాపన కార్యక్రమంలో ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామీణ ప్రాంత ప్రజలకు దాహార్తి తీర్చేందుకు కలిసి కట్టుగా అభివృద్ధికి శ్రీకారం చుట్టాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు నందిగామ ఆశీర్వాదం, గంధం కోటేశ్వరరావు, బత్తుల శ్రీనివాసరావు, మొక్కపాటి గిరిబాబు, లక్ష్మీనారాయణ, జాన్ బాషా, ఇశ్రాయేలు అధికారులు ముఖ్య నేతలు పాల్గొన్నారు .

ప్రభుత్వం కనికరం చూపకపోవటం దారుణం

విశాలాంధ్ర - గుంటూరు వైద్యం : ఎండ తీవ్రతకు వరుణ దేవుడు కరుణించాడు కానీ.. కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్లు (సీహెచ్ఓలు)తమ వృత్తి పరంగా ఎదుర్కొంటున్న పలు సమస్యలపై గత 22 రోజులుగా చేస్తున్న నిరవధిక సమ్మె పట్ల ప్రభుత్వం కనికరం చూపకపోవటం దారుణమని ఏపీ ఎంసీఏ గుంటూరు జిల్లా జనరల్ సెక్రెటరీ పల్లపాటి లింగరాజు, ట్రెజరర్ కె.సంధ్యలు ధ్వజమెత్తారు. వైద్య ఆరోగ్యశాఖ ఆరేళ్లుగా గ్రామీణ ప్రాంతాలలో వైద్య సేవలు అందిస్తున్న సీహెచ్ఓల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ చేపట్టిన నిరవధిక సమ్మె సోమవారంతో 22 రోజులుకు చేరింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో వైద్య సేవలు అందిస్తున్న సీహెచ్ఓల ఉద్యోగానికి ఆయుష్మాన్ భారత్ నిబంధనలు ప్రకారం భద్రత కలిపించాలని డిమాండ్ చేశారు. ఎన్హెచ్ఎం ఉద్యోగులతో పాటు సమానంగా 23శాతం వేతన సవరణ చేయాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఈ నివరధిక సమ్మెలో అసోసియేషన్ జిల్లా ఉపాధ్యక్షులు వనజ, జిల్లా నాయకులు జ్యోష్న, సమద్ షరీఫ్, జిల్లాలోని కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్స్ పాల్గొన్నారు.

ఉచిత వైద్య శిబిరాలను ఉపయోగించుకోవాలి

విశాలాంధ్ర - గుంటూరు వైద్యం : ఉచిత వైద్య శిబిరాలను పేద ప్రజలు ఉపయోగించుకోవాలని స్త్రీల వైద్య నిపుణురాలు డాక్టర్ శనక్కాయల రాజకుమారి పేర్కొన్నారు. అహల్య ట్రస్ట్ క్రమం తప్పకుండా నిర్వహిస్తున్న ఉచిత మెడికల్ క్యాంపులలో భాగంగా సోమవారం ప్రత్తిపాడు నియోజకవర్గం స్వర్ణభారతి నగర్‌లో ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ రాజకుమారి ఎండా కాలంలో గర్భిణీ స్త్రీలు తీసుకోవాల్సిన జాగ్రత్తలు వివరించారు. సుమారు 250 మంది ఆరోగ్యాభిలాషులు ఈ ఉచిత వైద్య శిబిరానికి వచ్చి పరీక్షలు చేయించుకుని ఉచితంగా మందులు కూడా పొందారు. ఈ శిబిరంలో 56వ డివిజన్ కార్పొరేటర్ పద్మజా, అహల్య హాస్పిటల్ డాక్టర్స్ డాక్టర్ శిరీష, డాక్టర్ హేమ, సిబ్బంది పాల్గొన్నారు.

రూ.3.34 కోట్ల అభివృద్ధి పనులకు శంకుస్థాపన

విశాలాంధ్ర - గుంటూరు కలెక్టరేట్ : గుంటూరు నగరంలో పార్టీలకతీతంగా అభివృద్ధి పను లు నిర్వహిస్తున్నామని నగర మేయర్ కోవెలమూడి రవీంద్ర అన్నారు. గుంటూరు తూర్పు నియోజకవర్గ పరిధిలో రూ.3.34 కోట్లతో వివిధ అభివృద్ధి పనులు చేయడానికి శంకుస్థాపన చేశామని తెలిపారు. గుంటూరు తూర్పు నియోజకవర్గంలోని 11, 12, 15, 17వ డివిజన్లలో సీసీ రోడ్లు, సీసీ డ్రైన్లు నిర్మించుటకు తూర్పు నియోజకవర్గ శాసనసభ్యులు నసీర్ అహ్మద్‌తో కలిసి సోమవారం మేయర్ శంకు స్థాపన చేశారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ స్థానిక ప్రజాప్రతినిధుల ప్రతిపాదనలతో గుంటూరు తూర్పు నియోజకవర్గ పరిధిలోని 11, 12, 15, 17 డివిజన్లలో రూ.3.34 కోట్లతో వివిధ అభివృద్ధి పనులు నిర్వహించుటకు శంకుస్థాపన చేశామన్నారు. గుంటూరు నగరంతో పాటు నగరంలో విలీన గ్రామాల్లో కూడా అభివృద్ధి పనులు పార్టీలకతీతంగా ప్రాధాన్యతా క్రమంలో నిర్వహించుటకు చర్యలు తీసుకున్నామన్నారు. నగరాభి వృద్ధికి ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, స్థానిక ప్రజాప్రతి నిధులను కలుపుకొని వెళ్తామని, వారి అభిప్రా యాల మేరకు అభివృద్ధి పనులు నిర్వహిస్తామని తెలియచేశారు. తూర్పు ఎమ్మెల్యే మాట్లాడుతూ వర్షం పడినప్పుడు తూర్పు నియోజకవర్గంలోని పట్నంబజారు నుంచి పీకలవాగు వరకు వర్షపు నీరు కాలువల్లోకి వెళ్ళకుండా రోడ్లపై నిలబడుట వలన స్థానిక ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, ప్రస్తుతం హిమని వద్ద నిర్మిస్తున్న డ్రైన్స్ వలన వర్షపు నీరు నేరుగా పీకల వాగులోకి వెళ్ళతాయని చెప్పారు. అంతేకాక తూర్పు నియోజకవర్గంలోని శివారు కాలనీలలో నూతనంగా డ్రైన్లు, రోడ్లు నిర్మించుటకు శంకుస్థాపనలు చేస్తున్నామన్నారు. తాగునీటి, పారిశుధ్య సమస్యలు లేకుండా నగర పాలక సంస్థ అధికారులు పటిష్టమైన చర్యలు తీసుకుంటున్నారని చెప్పారు. ఈ కార్యక్రమంలో డిప్యుటీ మేయర్ షేక్ సజీల, నగరపాలక సంస్థ ఈఈ సుందరరామిరెడ్డి పాల్గొన్నారు.

టీడీపీ కార్యకర్తలకు సంక్షేమ నిధి

విశాలాంధ్ర - వినుకొండ : దేశంలోనే మరే రాజకీయ పార్టీకి లేనివిధంగా తెలుగుదేశానికి మాత్రమే కార్యకర్తల సంక్షేమనిధి ఉందని ప్రభుత్వ చీఫ్‌విప్, వినుకొండ ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు అన్నారు. ప్రాణాలు పణంగా పెట్టి పార్టీ కోసం పనిచేసే కార్యకర్తలను కుటుంబంగా భావించే సంస్కృతి తెలుగుదేశం సొంతమన్నారు. పార్టీ అధిష్ఠానంతో పాటు నాయకులంతా కూడా వారికి అండగా ఉంటారన్నారు. ఇటీవల ప్రమాదంలో మరణించిన కార్యకర్తల కుటుంబాలకు సోమవారం రూ.5 లక్షల చొప్పున బీమా చెక్కులను చీఫ్ విప్ జీవీ ఆంజనేయులు అందజేశారు. వినుకొండ మండలం చీకటీగలపాలెనికి చెందిన అన్నెం బ్రహ్మారెడ్డి, బొల్లాపల్లి మండలం రేమిడిచర్లకు చెందిన ఖాసింసా ఇటీవల రోడ్డు ప్రమాదాల్లో దుర్మరణం చెందారు. ఈ నేపథ్యంలో బాధిత కుటుంబాలకు జీవీ ఆంజనేయులు బీమా చెక్కులను అందించారు. ఈ సందర్భంగా జీవీ మాట్లాడుతూ వ్యక్తిగత శ్రద్ధతో పాటు వ్యవ స్థాగతంగా కార్యకర్తలకు భరోసా ఉండాలనే బీమా సదుపాయం ఏర్పాటుచేశారన్న జీవీ ఏటా ఆ ప్రీమియం మొత్తం పార్టీనే చెల్లిస్తుందని చెప్పారు. కార్యకర్తల సంక్షేమనిధి సారథిగా లోకేశ్ బాధ్యతలు చేపట్టాక ఇలాంటి పలు విప్ల వాత్మక నిర్ణయాల్ని తీసుకున్నారని తెలిపారు. కోటి మంది కార్యకర్తలకు ఒకేసారి బీమా కల్పిం చడం రాజకీయ పార్టీల చరిత్రలో ఇదే ప్రథమం' అని పేర్కొన్నారు. ఏదైనా ప్రమాదంలో కార్యకర్త మరణిస్తే 15 రోజుల్లో ఆ సమాచారాన్ని తెల పాలని, 30 రోజుల్లో ధ్రువపత్రాలు తీసుకొని నామినీ స్వయంగా వినుకొండలోని తెదేపా కేంద్ర కార్యాలయంలో సంప్రదించాలని సూచించారు. పార్టీ సభ్యత్వం తీసుకొన్న కార్యకర్త ప్రమాదంలో మరణిస్తే కుటుంబానికి రూ.5 లక్షలు అందుతాయన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ రాజేంద్ర ప్రసాద్, పల్నాడు జిల్లా అధ్యక్షులు కొమ్మాలపాటి శ్రీధర్, జీడీసీసీ చైర్మన్ మక్కెన మల్లికార్జునరావు, మానుకొండ శివప్రసాద్, గంగాధర్ పాల్గొన్నారు.

మహిళల ఆర్థిక స్వావలంబన, సాధికారతకు మంత్రి లోకేష్ కృషి

విశాలాంధ్ర - మంగళగిరి : మహిళలకు ఆర్థిక స్వావలంబన, సాధికారితకు మంత్రి నారా లోకేష్ కృషి చేస్తున్నారని ఎమ్మెల్సీ పంచుమర్తి అనురాధ తెలిపారు. మంగళగిరి పట్టణంలోని టిడ్కో రాజీవ్ గృహకల్ప వద్ద గల కమ్యూనిటీ హాలులో, ఇందిరా నగర్ కృష్ణబలిజ కమ్యూనిటీ హాలులో, మంగళగిరి మండలం కాజా గ్రామంలో బీసీ ఫైనాన్స్ కార్పొరేషన్, ఈడబ్ల్యుఎస్ వారి సహకారంతో మహిళల కోసం ఏర్పాటు చేసిన ఉచిత కుట్టు శిక్షణ కేంద్రాలను సోమవారం ఎమ్మెల్సీ పంచుమర్తి అనురాధ ప్రారంభించారు. ఈ సందర్భంగా పంచుమర్తి అనురాధ మాట్లాడుతూ మహిళలకు స్వయం ఉపాధి కల్పించేందుకు ఇది గొప్ప అవకాశమని అన్నారు. మూడు నెలల పాటు శిక్షణ పొందిన తర్వాత ఉచితంగా కుట్టు మిషన్లు అందించబడతాయని చెప్పారు. మహిళలు టీం సభ్యులుగా ఏర్పడి పారిశ్రామికంగా అభివృద్ధి చెందవచ్చని అన్నారు. మంత్రి నారా లోకేష్ సొంత నిధులతో స్త్రీశక్తి కార్యక్రమం ద్వారా నియోజకవర్గంలోని 3508 మహిళలకు ఉచితంగా కుట్టు శిక్షణ ఇచ్చి మిషన్లు అందజేసి నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర పద్మ శాలి కార్పొరేషన్ చైర్మన్ నందం అబద్దయ్య, రాష్ట్ర బీసీ కార్పొరేషన్ ఏడీ మయూరి, ఎంటీ ఎంసీ డిప్యూటీ కమిషనర్ శకుంతల, గుంటూరు పార్లమెంట్ ప్రధాన కార్యదర్శి పోతినేని శ్రీనివాస రావు, రాష్ట్ర సివిల్ సప్లయిస్ కార్పొరేషన్ డైరెక్టర్ తోట పార్థసారథి, షేక్ రియాజ్, ఆరుద్ర భూ లక్ష్మి, మంచికలపూడి వైష్ణవి, వింజమూరి ఆశా బాల, గాదె పిచ్చిరెడ్డి, అన్నం నాగ బాబు, తుళ్ళి మిల్లి రామకృష్ణ, ఉట్ల దుర్గా మల్లేశ్వరి, వాసా పద్మ, పల్లబోతుల శ్రీనివాస రావు, అప్పికట్ల వెంక టరత్నం నాయుడు, కారుమూరు శ్రీనివాసరావు, పల్నాటి నాగేశ్వరరావు, వీరాంజనేయులు, ఉద్దంటి వీరాంజనేయులు, రాయపాటి విజయ్, తిరుపతయ్య, అబ్దుల్ కరీం, రామరాజు, కుక్కమళ్ళ దానియేలు, గోగుల సురేష్‌కుమార్, సాంబశివరావు(స్వామి), సింహాద్రి భాస్కర్ రెడ్డి, శ్రీనివాసరావు పాల్గొన్నారు.

మండల వైస్‌ఎంపిపిగా రమాదేవి

విశాలాంధ్ర - కారంపూడి : మండలం ఉప ఎంపీపీగా టిడిపి బలపరిచిన పేట సన్నెగండ్ల ఎంపీటీసీ -2 గాడిపర్తి రమాదేవి సోమవారం ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. మండలం లోని వేపకంపల్లి ఎంపీటీసీ ఉప ఎంపీపీ -2 గా కొనసాగుతూ మరణించడంతో ఉప ఎంపీపీ ఎన్నిక నోటిఫికేషన్ ను ప్రభుత్వం జారీ చేసింది. గత రెండు పర్యాయాలు వైసీపీ ఎంపీటీసీలు గైర్హాజరవడంతో ఉప ఎంపీపీ ఎన్నిక వాయిదా పడింది. ఎన్నిక కమిషన్ నేడు నోటిఫికేషన్ ఇవ్వడంతో అధికారులు ఎంపీటీసీ లకు నోటీసు లు జారీ చేశారు. 14 మంది ఎంపీటీసీలకు ఆరుగురు హాజరు కాగా గాదెవారిపల్లి ఎంపీటీసీ కూనిరెడ్డి నాల్గొవ సైదారెడ్డి ప్రతిపాదించగా, ఒప్పిచర్ల చెందిన ఇద్దరు ఎంపీటీసీలు బలపరిచారు. మిగతా ఎంపీటీసీలు మద్దతుతో ఉప ఎంపీపీ గా రమాదేవి ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు ఎన్నికల అధికారి లింగమూర్తి అధికారికంగా ప్రకటించారు. ఎంపీటీసీలు మండల అధికారులు, టీడీపీ నాయకులు రమాదేవిని ఘనంగా సన్మానించారు. ఈ ఎన్నికను జిల్లా జేసీ సూరజ్ గనరే పరిశీలించారు.

జేమ్స్‌ను కులం పేరుతో దూషించిన వారిని వెంటనే అరెస్టు చేయాలి

విశాలాంధ్ర - గుంటూరు సిటీ: దళిత విద్యార్థి అయిన బీటెక్ చదువుతున్న పి. జేమ్స్‌ను యశ్వంత్ నాయుడు అనే విద్యార్థి రౌడీ షీట్లను కారులో వెంట బెట్టుకుని వచ్చి కులం పేరుతో తిట్టి కొట్టి మూత్రం తాగించటం హేయమైన చర్యఅని దళిత సేవా దళ్ రాష్ట్ర కన్వీనర్ తాళ్ళూరు అమరనాథ్ సోమవారం ఒక ప్రకటనలో ఖండించారు. ఈ సంఘటన తిరుపతి జిల్లా చంద్రగిరిలో జరగటం చాలా దారుణం అని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం పున్నయ్య కమిషన్ సూచించిన పద్ధతు లను వెంటనే అమలు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ప్రతి నెల 30వ తేదీన గ్రామాలలో కళాశా లలో సివిల్ రైట్స్ డే కార్యక్రమం నిర్వహించాలని వారు విజ్ఞప్తి చేశారు. తెలుగుదేశం ప్రభుత్వం గతంలో ఈ పద్ధతిని అవలంబించారని, దానిని మళ్లీ కొనసాగించాలని వారు కోరారు.

చోరీకి పాల్పడిన దొంగల అరెస్టు

- రూ. 34లక్షలు విలువ చేసే వస్తువుల స్వాధీనం

విశాలాంధ్ర - చిలకలూరిపేట : బంగారు ఆభరణాల చోరీకి పాల్పడిన ఇరువురు నిందితులను చిలకలూరిపేట రూరల్ పోలీసులు సోమవారం అరెస్టు చేశారు. రూరల్ సీఐ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో నరసరావుపేట డీఎస్పీ కె నాగేశ్వరరావు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. చిలకలూరిపేట పట్టణంలోని డైక్‌మెన్ కాలనీకి చెందిన పేదాల రాముడు, మదర్ థెరిస్సా కాలనీలో నివాసం ఉంటున్న బీరా సిద్ధు వ్యసనాలకు బానిసలై దొంగతనాలకు పాల్పడుతున్నారు. ఈ నేపథ్యంలో మండలంలోని పసుమర్రు గ్రామానికి చెందిన యలగాల హనుమాయమ్మ ఈ నెల ఆరోతేదీన ఇంటికి తాళం వేసి సంతమాగులూరు మండలం, ఏల్చూరు గ్రామంలోని బంధువుల ఇంటికి వెళ్లింది. తిరిగి 11వ తేదీ ఇంటికి వచ్చి చూడగా ఇంటి తాళాలు పగలగొటి ఉన్నాయి. ఇంట్లో పరిశీలించగా 42 సవర్ల బంగారు నగలు, 59.40 గ్రాముల వెండి వస్తువులు, రాగి బిందెలు, చెంబులు, ఇత్తడి సామాన్లు దొంగతనానికి గురైనట్లు గుర్తించి రూరల్ పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేసింది. వీటి విలువ సుమారు రూ. 34లక్షలు ఉంటుంది. రూరల్ సీఐ బి సుబ్బనాయుడు, ఎస్ఐ జి అనిల్‌కుమార్ ఆధ్వర్యంలో విచారణ నిర్వహించి నిందితులను చిన పసుమర్రు గొర్రెల మండి వద్ద అరెస్టు చేసి వారి వద్ద నుంచి చోరీకి గురైన అభరణాలను స్వాధీనం చేసుకున్నారు. ఫిర్యాదు అందిన వారం లోపు నిందితులను పట్టుకొని వారి వద్ద నుంచి నగలు స్వాధీనం చేసుకోవడం పట్ల పోలీసు సిబ్బందికి డీఎస్పీ అభినందనలు తెలిపారు. సమావేశంలో ఏఎస్ఐలు డి రోసిరాబు, జి సుబ్బారావు, హెచ్‌సీలు కె దేవరాజు, జే శ్రీధర్, పీసీలు ఎం ఇర్మియా, బి అశోక్, ఎం రత్నకిషోర్ పాల్గొన్నారు.

కమ్యూటేషన్ రికవరీ ఉత్తర్వులను రద్దు చేయాలి

విశాలాంధ్ర - గుంటూరు సిటీ: పెన్షనర్లకు నవంబరు నుంచి ఏప్రిల్ వరకు ఇచ్చిన 6 నెలల కమ్యూటేషన్ మొత్తాన్ని 12 వాయిదాలలో రికవరీ చేయాలనే ఉత్తర్వులను రద్దు చేయాలని ఏపీ రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగుల సం ఘం కోశాధికారి, ఆల్ ఇండియా రాష్ట్ర పెన్షనర్ల సమాఖ్య న్యూఢిల్లీ, విజయ వాడ కార్యదర్శి పి.నాగరాజు ప్రభుత్వాన్ని విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా సోమవారం ఆయన మాట్లాడుతూ ఆర్థిక శాఖ మెమో నెం. 170/2024 ద్వారా పెన్షనర్ల కమ్యూటేషన్ రికవరీని ఇటీవల గౌరవ హైకోర్ట్ ఇచ్చిన తీర్పు ఆధారంగా ఈ నెల పెన్షన్ నుండి రికవరీ తిరిగి ప్రారంభించాలని, క్రితం నవంబరు నుండి నిలుపుదల చేసిన కమ్యూటేషన్ రికవరీని ఈనెల నుంచే 12 వాయిదాలలో పెన్షనర్ల నుండి రాబట్టాలని ఉత్తర్వులలో ఆదేశించారు. ఇప్ప టికే పెన్షనర్ల కు రావాల్సిన డి.ఏ బకాయిలు, పిఆర్‌సి బకాయిలు, సకా లంలో చెల్లించాల్సిన మెడికల్ రీయంబర్స్మెంట్ బిల్లులు, నిలుపుదల చేసిన కమ్యుటే షన్ బకాయిలు పెన్షనర్ల నుంచి జమ చేసుకొనుట చాలా బాధగా ఉందన్నారు. కావున ప్రభుత్వం పునరాలోచన చేసి సోమవారం ఇచ్చిన ఉత్తర్వుల లో పెన్షనర్ల కు నవంబరు నుంచి ఏప్రిల్ వరకు ఇచ్చిన 6నెలల కమ్యూటేషన్ మొత్తాన్ని 12 వాయిదాలలో రికవరీ చేయాలనే ఉత్తర్వులను రద్దు చేసి రిటైరైన ఉద్యోగులను ఆర్థిక భారం నుంచి తప్పించాలని పెన్షనర్లుగా విజ్ఞప్తి

జూన్ 5న 'ఛలో విజయవాడ'ను విజయవంతం చేయండి

- ఐక్యవేదిక చైర్మన్ సయ్యద్ చాంద్‌బాష

విశాలాంధ్ర-గుంటూరు వైద్యం : ఉద్యోగ, ఉపాధ్యాయ, కార్మిక, పెన్షనర్ల సమస్యలపై జూన్ 5వ తేదీన విజయవాడలో జరిగే 'చలో విజయవాడ కార్యక్రమాన్ని' విజయవంతం చేయాలని గుంటూరు జిల్లా ఐక్యవేదిక చైర్మన్ సయ్యద్ చాంద్‌బాష ఉద్యోగులను కోరారు. గుంటూరు మెడికల్ కళాశాల ప్రాంగణం నందు గల ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వ ఉద్యోగుల సంఘం (ఏపీ జీఈఎ)గుంటూరు జిల్లా కార్యాలయం నందు చాంద్‌బాష అధ్యక్షతన పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమం సోమవరం జరిగింది. ఈ సందర్భంగా చాంద్‌బాష మాట్లాడుతూ విజయవాడలో జూన్ 5న జరిగే ఛలో విజయవాడ కార్యక్రమానికి రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ముఖ్య అతిథిగా హాజరు కానున్నారన్నారు. ఈ నేపథ్యంలో ప్రతి ఒక్క ఉద్యోగి ఛలో విజయవాడ కార్యక్రమానికి హాజరై విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఉద్యోగ, ఉపాధ్యాయ, కార్మిక, పెన్షనర్ల సమస్యలపై రాజీలేని పోరాటం చేసేది ఒక్క ఏపీ జీఈఎ మాత్రమేనని ఉద్ఘాటించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఆర్గనైజింగ్ కార్యదర్శి కరిముల్లా షాఖాదిరి, జిల్లా కోశాధికారి పోతురాజు, సంయుక్త కార్యదర్శి విజయబాబు, లక్ష్మీనారాయణ, మురళీ, పొన్నూరు తాలూకా యూనిట్ అధ్యక్షులు హరిబాబు, తాడికొండ తాలూకా యూనిట్ అధ్యక్షులు సుబ్బారావు, నగరశాఖ అధ్యక్షులు, ఆర్గనైజింగ్ కార్యదర్శి పెదరత్తయ్య, మహిళా విభాగం కార్యవర్గ సభ్యులు అరుణ కుమారి, రోజా, పద్మజ, ప్రభావతి, అలీషు, నీలిమా, రమణి తదితరులు పోస్టర్ ఆవిష్కరణలో ఉన్నారు.

సుందరయ్య అశయాలు కొనసాగించాలి

విశాలాంధ్ర - గుంటూరు సిటీ: దక్షిణ భారత కమ్యూనిస్టు ఉద్యమ నిర్మాత, ఆదర్శనేత అమరజీవి కామ్రేడ్ పుచ్చలపల్లి సుందరయ్య ఆశయాలను, లక్ష్యాలను కొనసాగించడమే వారికి ఇచ్చే నిజమైన నివాళి అని సిపియం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు పాశం రామారావు అన్నారు. సోమవారం పుచ్చలపల్లి సుందరయ్య 40వ వర్ధంతి సందర్భంగా స్థానిక సిపియం జిల్లా కార్యాలయంలో ఆయన చిత్రపటానికి సిపియం సీనియర్ నాయకులు ఎన్.వేణుగోపాలరావు, ఎమ్.డి అక్బర్‌లు పూలమాల వేసి నివాళులర్పించారు. పాశం రామారావు మాట్లాడుతూ కామ్రేడ్ సుందరయ్య భూస్వామ్య కుటుంబంలో జన్మించి తన జీవితాంతం పేదల అభ్యున్నతి కోసం కృషి చేశారన్నారు. ఈ కార్యక్రమంలో సిపియం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కె.నళీనికాంత్, జిల్లా నాయకులు బి.లక్ష్మణరావు, ఎమ్.ఎ.చిష్టీ, బి.సుధాకిరణ్, వై.కృష్ణకాంత్, బి.ముత్యాలరావు తదితరులు పాల్గొన్నారు.

ఆధునిక బోధన పద్ధతులపై అవగాహన అవసరం

విశాలాంధ్ర - గుంటూరు కలెక్టరేట్ : అధ్యా పకులకు పరిశోధన, డేటా విశ్లేషణ, అకాడెమిక్ రచన, పాలసీ అనుసం ధానంతో పాటు ఆధునిక బోధన పద్ధతులపై లోతైన అవగాహన అవసరమని యూని వర్సిటీ ఆఫ్ ఢిల్లీలోని ఫిలాసఫీ ప్రొఫెసర్ బాలగణపతి దేవరకొండ అన్నారు. ఇండియన్ కౌన్సిల్ ఆఫ్ సోషల్ సైన్స్ రీసెర్చ్(ఐసీఎస్ఎస్ఆర్) ఆర్థిక సౌజన్యంతో గుంటూరు జిల్లా చేబ్రోలు మండలం వడ్లమూడి విజ్ఞాన్స్ యూనివర్సిటీలోని స్కూల్ ఆఫ్ అప్లైడ్ సైన్సెస్ అండ్ హ్యూమా నిటీస్ విభాగంలోని డిపార్ట్ మెంట్ ఆఫ్ ఇంగ్లీష్ అండ్ అదర్ ఇండియన్ అండ్ ఫారిన్ లాంగ్వేజెస్ ఆధ్వర్యంలో 'ఏ టూ వీక్ కెపా సిటీ బిల్డింగ్ ప్రోగ్రామ్ ఫర్ ఫ్యాకల్టీ ఇన్ సోషల్ సైన్సెస్ అండ్ హ్యూమా నిటీస్ ఆన్ ఎన్‌హ్యాన్సింగ్ మెథడోలా జికల్ ఎక్స్‌పర్టైజ్ అండ్ టెక్నాలజి కల్ అడా ప్షన్' అనే అంశంపై రెం డు వారాల పాటు జరగనున్న కెపాసిటీ బిల్డింగ్ వర్క్‌షాప్‌ను సోమవారం ఘనంగా ప్రారంభించారు. ప్రొఫెసర్ బాల గణపతి దేవరకొండ మాట్లాడుతూ గుణాత్మక- పరిమాణా త్మక పద్ధతులపై శిక్షణతో పాటు కేస్ స్టడీ, ఫీల్డ్ రిసెర్చ్ విధానాలపై మేథ డాలజికల్ ట్రైనింగ్ అవసర మన్నారు. కొత్త సాఫ్ట్‌వేర్‌లపై ప్రాక్టికల్ ట్రైనింగ్, డేటా విజువలైజేషన్ టెక్నిక్స్‌ను అధ్యాపకులం దరూ నేర్చుకోవాలన్నారు. గవర్నమెంట్ ఆఫ్ ఇండియా ఎన్ఐసీ మాజీ డైరక్టర్ జనరల్ డాక్టర్ సీఎస్ఆర్ ప్రభు మాట్లాడుతూ నేటి విద్యా వాతావరణంలో సామాజిక శాస్త్రాలు, మాన విక శాస్త్రాల్లో పరిశోధన, బోధన అనేక సవాళ్లను ఎదుర్కొంటు న్నా యన్నారు. ఈ నేపథ్యంలో అధ్యాపకుల పద్ధతిశాస్త్ర నైపుణ్యాలను, సాంకేతిక పరిజ్ఞానాన్ని మెరుగు పరచడం అత్యంత అవసరమని అన్నారు. కార్యక్రమంలో విజ్ఞాన్స్ యూనివర్సిటీ వైస్‌చాన్స్‌లర్ కల్నల్, ప్రొఫెసర్ పి.నాగభూషణ్ పాల్గొన్నారు.

CHANGE OF NAME

I, **RAGIMANI SUJATHA** (Old Name), W/o. **Ragimani Prabhanjan**, Resident of Door No: 26-45-65/8/A, 2/2nd Line, Venkata Ramana Colony, Guntur - 522006, Guntur District, Andhra Pradesh. I have changed my name as **BASTHIPADU SUJATHAMMA** (New Name) W/o. **Ragimani Prabhanjan.** Hereafter my name is known as **BASTHIPADU SUJATHAMMA** (New Name) W/o. **Ragimani Prabhanjan.**

దావా సమన్లు

మహారాజశ్రీ గురజాల ప్రిన్సిపల్ సివిల్ జడ్జి(జూనియర్ డివిజన్)వారి కోర్టులో
ఓ.యస్. నెం. 41/2022

బిట్వీన్:
కొమ్మినేని పుల్లమ్మ ...వాది
మరియు
దావులూరి శ్రీనివాసరావు, S/o.లక్ష్మీనారాయణ, R/o.పులిపాడు(పోస్ట్& మం) ....ప్రతివాది

పైనెంబరు దావాను వాది మీపై ప్రామిసరీ నోటు తాలూకు బాకీ రాబట్టుకొను నిమిత్తం దావా దాఖలు చేయగా సదరు దావా మరియు జప్తు పిటీషను ఐ.ఏ.79/2022న మీకు గల ఆక్షేపణలు తెలుపుకొనుటకు శ్రీ కోర్టువారు ది:17-06-2025వ తేదికి వాయిదావేసినారు. సదరు వాయిదా రోజు ఉ.గం. 10-30ని.లకు మీరు స్వయంగా గానీ లేక మీ వకీలు గారి ద్వారా గానీ హాజరై మీకు గల ఆక్షేపణలను తెలుపుకొనగలరు. లేనియెడల సదరు దావా మరియు జప్తు పిటీషన్‌ను ఐ.ఏ.79/2022న మీ పరోక్షం నందు తీర్మానించబడును.

(శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం)
వాయిదా తేది:17-06-2025

కె.వి. నాగార్జున
పిటీషనరు/వాది తరపు న్యాయవాది

బహిరంగ ప్రకటన

నా క్లయింటు గుంటూరు సిటి, లక్ష్మీపురం 3వ లైను, డోరు నెం.5-89-21/1రు, కొత్త డోరు నెం.24-1-82/1రు కాపురస్తులు ఆవుల సదాశివ కుమార్ గారి భార్య **ఆవుల గౌతమి** గారి సంజాయిషీ పొంది యావన్మందికీ తెలియజేయునది.

నా క్లయింటు పేరిట గుంటూరు సిటి, నల్లపాడు నబ్‌డి, పెదవలకలూరు డి.నెం.411/బి-2, ప్లాటు నెం.28, 48 నందు 524 చదరపు గజముల ఆస్తి కలదు. సదరాస్తి నా క్లయింటు పేరిటకు ది.05-06-2003న కొండపనేని శ్రీనివాస్ మరియు నలబోలు గాయత్రి గార్ల నుండి విక్రయ దస్తావేజు నెం. 2670/2003 ఒరిజినల్‌ను ది.18-04-2025న ఇన్నర్ రింగురోడ్డులోని చిల్లీస్ హెూటల్ నుండి గోరంట్లకు జిరాక్సు నిమిత్తం ఆటోలో వెళ్ళుచుండగా మార్గమధ్యలో పోగొట్టుకున్నారు. సదరు దస్తావేజు ఎవరికైనా దొరికిన యెడల నాకు గానీ, నా క్లయింటుకు గానీ తెలియజేయగలరు. అలాగే సదరాస్తి విషయమై ఎవరికైనా ఎట్టి అభ్యంతరములు మరియు ఆక్షేపణలు ఉన్న యెడల నాకు గానీ, నా క్లయింటుకు గానీ ఈ ప్రకటన ప్రచురితమైన తేదీ నుండి 3 రోజులలోగా తెలియజేయగలరు.

సయ్యద్ ఆసిఫ్ అలీ, అడ్వకేట్, కొబాల్డ్‌పేట, గుంటూరు. సెల్ నెం. 93941 55522

బహిరంగ ప్రకటన

గుంటూరు జిల్లా, కాకుమాను(మం), లింగంగుంట పాలెం గ్రామం, డోర్.నెం.6-94 కాపురస్తురాలు వజ్రాల వేణుమాధవరెడ్డి గారి భార్య లక్ష్మీ కాంతమ్మ అనే నాకు చెందిన విక్రయ దస్తావేజు నెం. 425/2013 యస్.ఆర్.ఓ కాకుమాను దస్తావేజును ఒక కవరులో పెట్టుకొని కాకుమాను సెంటర్ నందు జిరాక్స్‌కొరకు వెళ్ళినప్పుడు పోయినది. కావున ఎవరికైన సదరు ఒరిజినల్ విక్రయ దస్తావేజులు దొరికినయెడల నాకు అందజేయగలరు.

వజ్రాల లక్ష్మీ కాంతమ్మ, లింగంగుంట పాలెం, కాకుమాను(మం), గుంటూరు జిల్లా. సెల్ : 9490486255

CHANGE OF NAME

I, **SITA KUMARI SOMU** (Old Name), W/o.Krishna Murthy Somu, resident of Trishul 1610, Mid Valley City, near TDP Office, Mangalagiri - 522503, Guntur District, A.P. I have changed my name to **SITA KUMARI KOTHA** (New Name). Hence forth I will be known as **SITA KUMARI KOTHA**

బంగారు నగల వేలం ప్రకటన

ఈ ప్రకటన ద్వారా తెలయజేయునది ఏమనగా ది.22-05-2025 గురువారం ఉ॥ 10.00 గం॥లకు మంగళగిరి బ్రాంచి నందు 1039.25.00 గ్రాములు కుదవ పెట్టిన పాత బంగారు నగలు మా మంగళగిరి బ్రాంచ్ ఆఫీస్ నందు వేలం వేయబడుచున్నవి. వేలం వేయబడుచున్న నగలు వినియోగదారుల సమయం దాటిపోయినందున, వారందరికి మా వేలం పాట ప్రకటనలు రిజిష్టర్ పోస్టు ద్వారా పంపడం జరిగినది. వేలం పాటలో పాల్గొనే వ్యక్తి తమ అడ్రస్ ప్రూఫ్ & ఐ.డి.ప్రూఫ్ వెంటతీసుకుని రావలెను. సెక్యూరిటీ డిపాజిట్ మరియు టోకెన్ ఇవ్వడం అనేది కంపెనీ నిర్ణయంపై ఆధారపడి వుంటుంది. నిబంధనల కొరకు దయచేసి మా ఆఫీసు నందు సంప్రదించగలరు.

అరుణా ఫైనాన్స్ లిమిటెడ్
డోర్ నెం. 07-547, గుంటూరు రోడ్డు, మంగళగిరి-522503, గుంటూరు జిల్లా.
సెల్: 88851 22355

మహారాజశ్రీ విజయవాడ అయిదవ అదనపు జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో

ఓ.ఎస్.నెంబర్. 355 / 2024

బిట్వీన్ :
ఐసిఐసి బ్యాంక్ లిమిటెడ్, విజయవాడ, రిప్రజెంటెడ్ బై జీపిఏ హోల్డర్, విజయవాడ. - వాది
మరియు
కొండబోయిన పూర్ణచంద్రరావు, S/o. కె. వెంకటేశ్వర్లు, R/o. డోర్ నెం. 17-89, పాటిమీద, అంకమ్మ చెట్టు దగ్గర, చిలకలూరిపేట, గుంటూరు జిల్లా-522616, ఆంధ్రప్రదేశ్. - ప్రతివాది

పై నెంబరు దావానందు పైన తెలిపిన ప్రతివాదికి దావా సమన్లు అందజేయు నిమిత్తం ది.24-06-2025వ తేదీకి వాయిదా వేసినారు. కావున పైన తెలిపిన ప్రతివాది వాయిదా రోజు ఉదయం గం.10.30 ని.లకు పై కోర్టువారి ఎదుట స్వయంగా గాని, అడ్వకేట్ ద్వారా గాని హాజరు అయి వారికి గల ఆక్షేపణలు తెలుపుకొనవలయును. లేని యడల వారి పరోక్షమందు సదరు పై దావా తీర్మానము కాబడునని ఇందు మూలముగా తెలియ చేయటమైనది.

వాయిదా తేది : 24.06.2025
(కోర్టువారి ఉత్తర్వులు ప్రకారము)

కునుకు రాజశేఖర్, వాది తరుపు అడ్వకేట్, గాంధీ నగర్, విజయవాడ-520003

సీపీఐ దాచేపల్లి మండల కార్యదర్శిగా కొమెర వెంకట్రావు

విశాలాంధ్ర - నరసరావుపేట: సీపీఐ దాచేపల్లి మండల కార్యదర్శిగా కొమెర వెంకట్రావు రెండోసారి ఎంపికయ్యారు. ఈ మేరకు సోమవారం నారాయణ పురంలోని సీపీఐ కల్యాణ మండపంలో పార్టీ మండల స్థాయి మహాసభ నిర్వహించారు. అందులో నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. దీనిలో భాగంగానే ప్రత్యేక ఆహ్వానితులుగా పార్టీ సీనియరు నాయకులు బుర్రి కృష్ణారెడ్డి, తెలనాకుల సత్యనారాయణ, వేముల వెంకటరెడ్డి, సభ్యులుగా మురికిపూడి సర్వయ్య, ఆనంద్ కుమార్, ఎర్ర భాస్కర్, పత్తిపాటి వెంకట నాగరాజు, రేపూరి రామయ్య, రమణమ్మతో పాటు మరో 26 మందిని కౌన్సిల్ సభ్యులుగా ఎన్నుకున్నారు.

మూడు వంతెనల సమస్యకు శాశ్వత పరిష్కారం చూపండి

- ఆ తరువాతే శంకర్‌విలాస్ బ్రిడ్జి పనులు ప్రారంభించండి
- ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి షేక్ వలి

విశాలాంధ్ర - గుంటూరు కలెక్టరేట్ : గుంటూరు నగరంలోని మూడు వంతెనల వద్ద నెలకొన్న సమస్యకు శాశ్వత పరిష్కారం చూపించిన తరువాతే శంకర్‌విలాస్ బ్రిడ్జి నిర్మాణ పనులు ప్రారంభించాలని ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి షేక్ వలి ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. సుమారు రూ.13 కోట్లతో మూడు నెలల పాటు ప్రజలను ఇబ్బందులకు గురిచేసి మరీ మూడు వంతెనల వద్ద అభివృద్ధి పనులు చేశారని, కానీ చిన్నపాటి వర్షానికే అక్కడ బురదమయంగా మారిపోవడం, వర్షపు నీరు నిలిచిపోవడంతో ప్రజలు, ప్రయాణికులు తీవ్ర అసౌకర్యానికి గురౌతున్నారని చెప్పారు. ప్రభుత్వం, అధికార యంత్రాంగం నిర్లక్ష్యం కారణంగా రూ.13 కోట్ల ప్రజాధనం వృధా అయిందని, సమస్యకు శాశ్వత పరిష్కారం చూపడంలో ప్రజాప్రతినిధులు, అధికారులు విఫలం అయ్యారని, ప్రచారం తప్పించి ఆచరణ శూన్యమంటూ విమర్శలు వెల్లువెత్తుతున్నాయన్నారు. ఇప్పటికైనా కేంద్ర మంత్రి డాక్టర్ పెమ్మసాని చంద్రశేఖర్ స్పందించి మూడు వంతెనల వద్ద శాశ్వత పరిష్కారం చూపాలని, అప్పటి వరకు శంకర్‌విలాస్ బ్రిడ్జి నిర్మాణానికి పూనుకోవద్దని కోరారు. లేకుంటే ప్రజలు నరకం అనుభవించాల్సి వస్తుందని హెచ్చరించారు.

అర్జీల పరిష్కారంపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలి

విశాలాంధ్ర-నరసరావుపేట: ప్రజా సమస్యల పరిష్కార వేదిక కలో వచ్చే అర్జీల పరిష్కారంపై అధికారులు ప్రత్యేక శ్రద్ధ పెట్టి బాధ్యతతో పని చేయాలని జిల్లా కలెక్టర్ అరుణ్ బాబు ఆదేశించారు. వచ్చిన అర్జీలను ఆయా శాఖల అధికారులు సత్వరం పరిష్కరించేలా ప్రత్యేక శ్రద్ధ చూపాలని జిల్లా కలెక్టర్ అన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ 'ప్రజా సమస్యల పరి ష్కార వేదిక'లో వచ్చే ప్రతి అర్జీకి అర్థవంతమైన సమాధానం ఇస్తూ త్వరితగతిన పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. కలెక్టరేట్‌లో సోమవారం నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ పాల్గొని ప్రజల నుంచి 150 అర్జీలను స్వీకరించారు. ఈ కార్యక్రమంలో డిఆర్ఓ, వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

నాగార్జునసాగర్ కుడి కాలవ పనులలో నాణ్యతను పాటించాలి

సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి కాసా రాంబాబు డిమాండ్

విశాలాంధ్ర-నరసరావు పేట: నాగార్జునసాగర్ కుడి కాలువ పనులలో నాణ్యత నాణ్యత పాటించాలని నిధులను సద్వినియోగం చేయాలని సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి కాసా రాం బాబు డిమాండ్ చేశారు. సోమవారం పల్నాడు జిల్లా కలెక్టర్ అరుణ్ బాబుకు నాగార్జునసాగర్ కుడికాలలో జరుగుతున్న పనులు గురించి విజ్ఞాపన పత్రాన్ని సిపిఐ రైతు సంఘం నాయకులతో కలసి అందజేశారు. ఈ సందర్భంగా కాసా రాంబాబు మాట్లాడుతూ రైతులకు పొలాల్లో వెళ్లేందుకు రహదారులుగా మార్చాలని, పిచ్చి తుమ్మ మొక్కలను తొలగించాలని, పాడైపోయిన మేజర్లను మైనర్లను, తూములను రిపేర్ చేయాలని, పడిపోయినటువంటి డ్రాప్స్ ను నిర్మించాలని, చివరి ఆయకట్టు వరకు కాలువలను బాగు చేయాలని, నీరు అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీపీఐ సీనియర్ నాయకులు ఉప్పలపాటి రంగయ్య, రైతు సంఘం నాయకులు చిట్యాల శ్రీనివాసరెడ్డి ,అబ్రహం, మల్లి తదితరులు పాల్గొన్నారు .

రేపు డీఈవో కార్యాలయం ముట్టడి

- కార్యక్రమాన్ని జయప్రదం చేయండి - ఉపాధ్యాయుల సంఘాల ఐక్యవేదిక నాయకులు

విశాలాంధ్ర-చిలకలూరిపేట: ఉపాధ్యాయ సంఘాల ఐక్యవేదిక ఆధ్వర్యంలో ఈ నెల 21వ తేదీ బుధవారం జరిగే ఉమ్మడి జిల్లా విద్యాశాఖ అధికారి కార్యాలయాల ముట్టడి కార్యక్రమం జయప్రదం చేయాలని ఉపాధ్యాయ సంఘం నాయకులు కోరారు. సోమవారం స్థానిక యుటిఎఫ్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ ఉపాధ్యాయుల బదిలీలు పదోన్నతులపై రాష్ట్ర ప్రభుత్వ వైఖరి మారాలని ఉపాధ్యాయ సంఘాల ప్రధాన డిమాండ్లు పరిష్కరిం చాలని కోరుతూ ఈనెల 21వ తేదీన రాష్ట్ర వ్యాప్తం గా ఉమ్మడి 13 జిల్లాల్లోని డీఈఓ కార్యాలయం ముట్టడి కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని ఎస్టీయూ రాష్ట్ర ఆర్థిక కార్యదర్శి కె కోటేశ్వరరావు, యుటిఎఫ్ జిల్లా అధ్యక్షులు కె శ్రీనివాస్ రెడ్డి, ఏపీటీఎఫ్ జిల్లా అధ్యక్షులు బి సం పత్ బాబు, హెచ్ఎం అసోసియేషన్ అధ్యక్షులు బి.వెంకటేశ్వర్లు, పీఆర్‌టీయూ నాయకులు షేక్ ఖాజావలి తెలిపారు, ప్రాథమిక పాఠశాలల పిఎస్ హెచ్ఎం పోస్టును ప్రాథమిక పాఠశాలలో పనిచేస్తున్న సెకండ్ గ్రేట్ టీచరకి ప్రమోషన్ ద్వారా వర్తింపజేయాలని, హై స్కూల్స్ లో 1:45 నిష్పత్తిని కొనసాగించాలని తదుపరి మరొక సెక్షన్ ఏర్పాటు చేయాలని, సెకండరీ గేట్ టీచర్లకు మాన్యువల్ కౌన్సిలింగ్ నిర్వహించాలని ,బేసిక్ ప్రైమరీ పాఠశాల కూడా ఇద్దరు ఉపాధ్యాయులు ఉండే విధంగా చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. చిలకలూరిపేట పట్టణం, ఎడ్లపాడు, చిలకలూరిపేట, నాదెండ్ల మండలాల నుంచి అత్యధికంగా ఉపాధ్యాయులు హాజరయ్యాలా ప్రతి ఒక్కరు చర్యలు చేపట్టాలని తెలిపారు, ఉపాధ్యాయ ఉద్యమాల ద్వారానే సమస్యలు పరిష్కారంఅవుతాయని తెలుసుకోవాలని కోరారు . ఈ సమావేశంలో ఉపాధ్యాయ సంఘం నాయకులు పోటు శ్రీనివాసరావు, వినుకొండ అక్కయ్య, కే తిరుపతి స్వామి, ,వెంకటేశ్వరరావు, షేక్ మస్తాన్ వలి, మేకల కోటేశ్వరరావు, ప్రకాష్, ఈ శివరామకృష్ణ, ప్రసన్నకుమార్ పాల్గొన్నారు.

ఏషియన్ పవర్ లిఫ్టింగ్ టోర్నీలో కేఎల్ లిఫ్టర్లకు పతకాలు

విశాలాంధ్ర- తాడేపల్లి : ఏషియన్ యూనివర్సిటీ క్లాసిక్ లిఫ్టింగ్ కప్,ఏషియన్ సబ్ జూనియర్, జూనియర్ పురుషులు, మహిళల చాంపియన్‌షిప్ టోర్నీలో భారత జట్టుకు ప్రాతినిధ్యం వహించిన కె ఎల్ మహిళా లిఫ్టర్లు స్క్వాడ్, బెంచ్ ప్రెస్, డెడ్ లిఫ్టులో ప్రతిభ కనబరిచి స్వర్ణ, రజత, కాంస్య పతకాలు సాధించారు. డెహ్రాడూన్లో ఆదివారం జరి గిన ఏషియన్ యూనివర్సిటీ క్లాసిక్ ఈవెంట్ మహిళల 47 కిలోల విభాగంలో ఎం.షానూన్ స్వర్ణ పతకం, 84 ప్లస్ విభాగంలో నగమ్ జ్ఞాన దివ్య స్వర్ణ పతకం, 84 కిలోల విభాగంలో షేక్ షబీనా స్వర్ణపతకం సొంతం చేసుకున్నారు. ఇక ఏషియన్ సబ్ జూనియర్, జూనియర్ పురుషులు, మహిళల చాంపియ న్షిప్ టోర్నీలో 47 కిలోల విభాగంలో మదిరా షనూన్ కాంస్య పతకం, 84 ప్లస్ కిలోల విభాగంలో నగమ్ జ్ఞానదివ్య రజత పతకం, 84 కిలోల విభాగంలో షేక్ షబీనా స్వర్ణ పతకం. కెఎల్‌యూ మహిళా లిఫ్టర్లు పతకాలు సాధించడంపై డీన్ (ఎస్ఏ), డైరెక్టర్ (స్పోర్ట్స్), రిజిస్ట్రార్, పిఆర్ఓ-విసి అండ్ వీసీ అభినందించారు.

ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్ ఆధ్వర్యంలో మిని మహానాడు

విశాలాంధ్ర-పెదకూరపాడు: తెలుగుదేశం పార్టీ మరింతగా అభివృద్ధి చెందాలంటే అందరూ కలిసి పని చేయాలని నరసరావుపేట ఎంపీ లావు శ్రీకృష్ణదేవ రాయలు, జిల్లా టీడీపీ అధ్యక్షులు కొమ్మాపాటి శ్రీధర్ ,నల్లపాటి రాము సూచించారు. పెదకూరపాడులో ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్ ఆధ్వర్యంలో నిర్వహించిన మినీ మహానాడులో వారు ముఖ్య అతిథులు హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అన్ని విధాలుగా పెదకూరపాడు నియోజకవర్గాన్ని అభివృద్ధి చేసేలా కలిసి కృషి చెద్దామన్నారు. ఎంతో మంది బడుగు బలహీన వర్గాలకు తెలుగుదేశం పార్టీ రాజకీయ వృద్ధిని అందించిందని ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్ తెలిపారు. ఎన్టీ రామారావు సంక్షేమాన్ని అందిస్తే చంద్రబాబు అభివృద్ధిని రాష్ట్రానికి అందించారని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ ముఖ్య నేతలు ఏపూరి నాగేశ్వరరావు. అత్తిమల రమేష్, ఎస్.కె భాష, మనం శ్రీనివాసరావు, నందిని ఆశీర్వాదం, మల్లాది విష్ణు, మద్రాల గంగాధరరావు, పి బాలయ్య, మొక్కపాటి గిరిబాబు, బత్తుల శ్రీనివాసరావు, బెల్లంకొండ రాంగోపాల్రావు, నల్ల మేకల వెంకటేశ్వరరావు, పెనుమంచు రామారావు, మక్కిన సాగరు, నెల్లూరు మల్లికార్జునరావు పాల్గొన్నారు.

ఇళ్ల నిర్మాణ లక్ష్యాలు అధిగమించాలి

విశాలాంధ్ర-గుంటూరు కలెక్టరేట్ : జిల్లాలోని హౌసింగ్ లే అవుట్లలో ఇళ్ళ నిర్మాణాలు ప్రతి వారం నిర్దేశించిన లక్ష్యాలు అధిగమించేలా హౌసింగ్ అధికారులను సమన్వయం చేసుకొని ఎంపీడీఓలు, మున్సిపల్ కమిషనర్లు ప్రణాళిక ప్రకారం చర్యలు తీసుకోవాలని జిల్లా ఇన్‌చార్జ్ కలెక్టర్ ఏ.భార్గవ్ తేజ ఆదేశించారు. కలెక్టరేట్‌లోని సంయుక్త కలెక్టర్ ఛాంబర్ నుంచి జిల్లా ఇన్‌చార్జ్ కలెక్టర్ ఏ.భార్గవ్ తేజ హౌసింగ్ ఇళ్ళ లే అవుట్లలో ఇళ్ళ నిర్మాణం, రైస్‌కార్డు, ఉపాధి హామీ పథకం పనులపై మున్సిపల్ కమిషనర్లు, ఎంపీడీఓలతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సోమవారం సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా ఇన్‌చార్జ్ కలెక్టర్ ఏ.భార్గవ్ తేజ మాట్లాడుతూ హౌసింగ్ లే అవుట్లలో ఆశించిన స్థాయిలో ఇళ్ల నిర్మాణాల పురోగతి లేదని, గ్రామీణ ప్రాంతాల్లో ఎంపీడీఓలు, పట్టణ ప్రాంతాల్లో మున్సిపల్ కమిషనర్లు ప్రత్యేక శ్రద్ధ తీసుకొని హౌసింగ్ ఏఈలను సమన్వయం చేసుకొని సచివాలయంలోని ఇంజనీరింగ్ అసిస్టెంట్లు, ఎమినిటీస్ సెక్రటరీల ద్వారా ప్రతిరోజు పర్యవేక్షించాలన్నారు.ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో డీఆర్వో ఎన్ఎస్‌కే ఖాజావలి, పీడీ హౌసింగ్ ప్రసాద్, స్టెప్ సీఈఓ ఆర్.చంద్రముని, పీడీ ఐసీడీఎస్ విజయలక్ష్మి, పీడీ డ్వామా వి.శంకర్, సీపీఓ శేషశ్రీ, జిల్లా పరిశ్రమల శాఖ జనరల్ మేనేజర్ జయలక్ష్మీ పాల్గొన్నారు.

అమరజీవి పుచ్చలపల్లి సుందరయ్య

విశాలాంధ్ర - తాడేపల్లి: అమరజీవి పుచ్చలపల్లి సుందరయ్య 40వ వర్ధంతి కార్యక్రమం ఎం.టి.ఎం.సి పరిధిలోని ప్రాతూరు, గుండిమెడ, చిర్రావూరు గ్రామాలలో సీపీఎం శ్రేణులు సోమవారం ఘనంగా నిర్వహించారు. గుండిమెడ గ్రామంలో సుందరయ్య చిత్రపటానికి సిపిఎం సీనియర్ నాయకులు జొన్న శివశంకర రావు, ప్రాతూరు గ్రామంలో సుందరయ్య విగ్రహానికి సిపిఎం నాయకులు బత్తుల సంసోను, బుర్ర రాజు, దోకిపర్తి రాజేంద్ర బాబు పూలమాలవేసి, సిపిఎం నాయకులు నాగ పోగు విజయరాజు పార్టీ జెండాను ఆవిష్కరించారు. చిర్రావూరిలోని సుందరయ్య విగ్రహానికి సిపిఎం నాయకులు పల్లపాటి సుబ్బారావు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా సిపిఎం తాడేపల్లి మండల కార్యదర్శి పల్లె కృష్ణ మాటాడుతూ ప్రజా సమస్యలే ఊపిరిగా పనిచేసిన సుందరయ్య ప్రజల గుండెలలో చిరస్థాయిగా నిలిచిపోయారని అన్నారు. సిపిఎం సీనియర్ నాయకులు జొన్న శివ శంకరరావు మాట్లాడుతూ దక్షిణ భారతదేశంలో కమ్యూ నిస్టు పార్టీని నిర్మించడమే కాక, పెత్తందారులకు, భూస్వామ్య వ్యవస్థకు వ్యతిరేకంగా చిన్నతనం నుండి పేదల పక్షపాతిగా, త్యాగపూరితమైన జీవితాన్ని గడిపారని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం సీనియర్ నాయకులు దోకిపర్తి రాజేంద్రబాబు, బత్తుల సంసోన్, బుర్ర రాజు, నాగ పోగు విజయరాజు, పల్లపాటి సుబ్బారావు, పరిమిశెట్టి శివ నాగేశ్వరరావు, శ్రీపతి, వీరయ్య, కాసరగడ్డ వెంకటేశ్వర రావు, ప్రవీణ్, దావులూరి సత్యం పాల్గొన్నారు.

శిక్షణా కార్యక్రమాన్ని ప్రారంభించిన డిఎంహెచ్ఓ

విశాలాంధ్ర - గుంటూరు వైద్యం : గుంటూరు జిల్లాలోని అన్ని పట్టణ, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, వైద్య విధాన పరిషత్ ఆసుపత్రుల(ఏపీ వీవీపీ), జీజీహెచ్ ఆసుపత్రులలో పని చేసే వైద్యాధికారులకు రొటీన్ ఇమ్యూనైజేషన్-కొత్త మాన్యువల్-2024-25పై మూడు రోజుల శిక్షణా కార్యక్రమం గుంటూరులోని డిఎంహెచ్ఓ కార్యాలయంలో సోమవారం జరిగింది. ఈ సందర్భంగా డిఎంహెచ్ఓ డాక్టర్ కొర్ర విజయలక్ష్మీ మాట్లాడుతూ సమర్థవంతంగా ప్రణాళికాయుతంగా అమలు పరచాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో సర్వేలెన్స్ వైద్యాధికారి డాక్టర్ జి.భవాని, జిల్లాలోని అన్ని ఆరోగ్య కేంద్రాల వైద్యాధికారులు పాల్గొన్నారు.

సామూహిక కుంకుమ పూజలు

విశాలాంధ్ర-కూచిపూడి : మొవ్వ మండలం పెదసనగల్లులో వేంచేసిన శ్రీ లక్ష్మీ పద్మావతి సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయంలో సోమవారం మహిళలు (సువాసినిలు) సామూహిక కుంకుమ పూజ కార్యక్రమాన్ని భక్తిశ్రద్ధలతో నిర్వహించారు.ఆదేవాలయంలోకొనసాగుతున్న బ్రహ్మోత్సవాల్లో భాగంగా మూడవ రోజైన సోమవారం కళ్యాణ దంపతుల సన్నిధిలో విఘ్నేశ్వర పూజానంతరం సహస్ర కుంకుమార్చన పూజ కార్యక్రమాలను వేద పండితులు దీవి ఉదయ కుమార అయ్యంగారు(పెనుమూడి) ఆధ్వర్యంలో నిర్వహించగా దేవస్థాన అర్చకులు అగ్నిహోత్రం శ్రీనివాసాచార్యులు సహ కరించారు. దేవాలయంలో శ్రీ లక్ష్మి నారసింహహోమంరుత్విక్కుల వేదమం త్రాల నడుమ నిర్వహించారు. ఈ కార్యక్రమాలను దేవాలయ పాలక మండలి సభ్యులు, దేవస్థాన అభివృద్ధి సంఘ కేంద్ర కార్యవర్గం పర్యవేక్షించారు. అలాగే శ్రీ లక్ష్మీ పద్మావతి సమేత వెంకటేశ్వర స్వామి కళ్యాణ మూర్తులగ్రామోత్సవ వేడుకలను మేళ తాళాల నడుమనిర్వహించారు.

గుణాత్మక విద్యను బోధించాలి

విశాలాంధ్ర-ఉయ్యూరు : నాణ్యమైన విద్యను అందించడం ద్వారా పరిశ్రల్లో ఉత్తమ విద్యార్థులు రాణించే విధముగా ప్రపంచ స్థాయిలో పోటీకి తగ్గట్టుగా కోర్సులను ప్రవేశపెట్టి కళాశాలలు గుణాత్మక విద్యను బోధించవలసిన ఆవశ్యకత ఎంతైన ఉందని ఎస్ ఏ జి టి ఈ ఉపాధ్యక్షులు వి. నాగ బుషణ రావు అన్నారు. సిద్ధార్థ అకాడమి, విజయవాడ వారిచే నడుప బడుచున్న స్థానిక ఆడుసుమిల్లి గోపాల కృష్ణయ్య మరియు చెరుకు రైతుల సిద్ధార్థ డిగ్రీ కళాశాల స్వర్ణోత్సవం సందర్భంగా "ఎచివర్స్ డే" ను సోమవారం ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో కళాశాల కన్వీనర్ తాతినేని శ్రీహరి రావు కళాశాల కన్వీనర్ మాట్లాడుతూ కళాశాలలో చదివిన విద్యార్థులు ఎందరో అత్యున్నత స్థాయికి చేరుకున్నారు అని తెలిపారు. విద్యార్థి దశ నుంచి విశాల దృక్పథం అలవర్చుకున్ని తోటి వారికి సహాయపడటం అలవాటు చేసుకోవాలని తెలిపారు. అనంతరం విద్యార్థులకు బహుమతులను అందజేశారు. బీకాం విద్యార్ధిని జి మౌనిక కంప్యూటర్ అత్యుత్తమ విద్యార్థిగా బంగారపు పథకాన్ని అందించారు. ఈ కార్యక్రమంలో ఎనభై ఎనిమిది వేల రూపాయలు పేద విద్యార్థులకు స్కాలర్ షిప్ రూపంలో అందించారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు ఎం.వినయ్ కుమార్, ఎన్. జ్ఞాన వీర లక్ష్మీ, కృష్ణ మోహనరావు,కళాశాల ప్రిన్సిపాల్ ఎం. శివనాధ్, ప్రత్యేక అధికారి కె. సత్యనారాయణ , జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ జె. బుచ్చిరెడ్డి, జూనియర్ కళాశాల డైరెక్టర్ జిజెపి వినయ్ కుమార్ ప్రముఖులు, పాల్గొన్నారు.

మెగా సమ్మర్ సెలబ్రేషన్ ప్రకటించిన టొయోటా కిర్లోస్కర్ మోటార్

విశాలాంధ్ర-విజయవాడ (వన్‌టౌన్): ఈ సీజన్ కోసం తమ మెగా సమ్మర్ సెలబ్రేషన్ ను టొయోటా ప్రారంభించింది. ఇది దక్షిణ భారతదేశంలోని అధీకృత టొయోటా డీలర్‌షిప్‌లలో అందుబాటులో ఉంటుంది. కొత్త కారు కొనడం, ఉన్న కార్లకు సర్వీసింగ్ చేయడం, సర్టిఫైడ్ యూజ్డ్ కార్లను గుర్తించటం లేదా వాహన ఉపకరణాలను అప్‌గ్రేడ్ చేయడం, ఆకర్షణీయమైన డీల్‌ను పొందటం దీనితో సాధ్యమవుతుంది. మెగా సమ్మర్ సెలబ్రేషన్ లో భాగంగా తమ కస్టమర్-ఫస్ట్ సిద్ధాంతానికి కట్టుబడి, వేసవి నెలల్లో కొత్త టొయోటా కార్లు, టొయోటా కార్ సర్వీస్, ఉపయోగించిన కార్ల కొనుగోలుపై కస్టమర్లకు విలువను అందించడం ఈ ప్రచారం లక్ష్యం. ఈ మెగా సమ్మర్ సెలబ్రేషన్ ఆంధ్రప్రదేశ్, కర్ణాటక, కేరళ, తమిళనాడు, తెలంగాణలలో టయోటా యొక్క అధీకృత డీలర్‌షిప్‌లలో అందుబాటులో ఉంది.

వ్యక్తిగత కక్షలు కోసమేనా అధికారం ఇచ్చింది

విశాలాంధ్ర-విజయవాడ (గాంధీనగర్) : రాష్ట్రంలో ఒకవైపు తీవ్ర అప్పులతో పాలనకొనసాగి స్తూ ప్రజలను భయపెడుతున్న ఈ అప్పుల భారం నుండి బయటపడటానికి ప్రయత్నం చేయకుండా వ్యక్తిగత కక్షల కోసం వ్యవస్థలను ఉపయోగించుకుం టూ కక్షపూరిత పాలన చేయటం మంచిద్దతి కాదని ఆమ్ ఆద్మీ పార్టీ నాయకులు నేతి మహేశ్వరరావు ఆగ్రహం వ్యక్తం చేశారు. సోమవారం గాంధీనగర్‌లోని ప్రెస్‌క్లబ్‌లో ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వంలో చట్టబద్ధ పాలన లేదు అప్పటి ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అరాచక వాది అని ఊరూరా తిరిగి ప్రజలకు చెప్పి గెలిచిన ఈ ప్రభుత్వం అంతకుమించిన కన్నుకు కన్ను పన్నుకు పన్ను అన్న తాలిబన్ తరహా రెడ్ బుక్ వాతావరణం చూస్తుంటే బాధ కలుగుతుందన్నారు.వ్యవస్థల పనితీరుని మెరుగుపరచాల్సిన పాలకులే వ్యక్తిగత కక్షలతో వ్యవస్థలను చట్ట విరుద్ధ కార్యక్రమాలకు ప్రోత్సహించే పరిస్థితులు అంటే బక్క చిక్కని సామాన్యులకు న్యాయం దొరికే పరిస్థితులు ఉన్నాయా అనే అనుమానం కలుగుతుందన్నారు. ఒకప్పుడు రాజకీయాలలో వ్యక్తిగత కక్షలు ఉంటే తమ సొంత సైన్యంతో కొట్టుకోవడం చంపుకోవడం లాంటి పరిస్థితులు ఉన్నప్పుడు తటస్థంగా ఉండే వ్యవస్థలు నియంత్రించే పరిస్థితి ఉండేది కాబట్టి ప్రజలకు కొంత భరోసా ఉండేదన్నారు.ప్రస్తుతం ముదిరిన సిండికేట్ రాజకీయాలు కాబట్టి వ్యక్తిగత కక్షల కోసం ఏకంగా వ్యవస్థలను ఉపయోగించి ప్రత్యర్థులను లేకుండా చేసే కుట్రలను చూస్తుంటే కన్నుకు కన్ను పన్నుకు పన్ను అనే తాలిబన్ తరహా కక్ష వాతావరణం రాష్ట్రంలో ఉన్నట్లు కనపడుతుందన్నారు. ఇప్పటికైన కూటమి ప్రభుత్వం ప్రజలు ఇచ్చిన అవకాశాన్ని వ్యక్తిగత కక్షల కోసం కాకుండా రాష్ట్ర ప్రగతి కోసం ఉపయోగించుకోవాలని లేకుంటే తగిన మూల్యం చెల్లించుకోవలసి వస్తుందని హెచ్చరించారు.

సమ్మర్ కోచింగ్ క్యాంపులకు క్రీడా పరికరాల పంపిణీ

విశాలాంధ్ర -విజయవాడ స్పోర్ట్స్ : ఆంధ్రప్రదేశ్ క్రీడా ప్రాధికార సంస్థ ఆదేశాలు మేరకు జిల్లా కలెక్టర్ ఆధ్వర్యం లో జిల్లా క్రీడా అధికార సంస్థ, విజయవాడ, ఎన్టీఆర్ జిల్లా వారు జిల్లాలో 24 క్రీడాంశాలలో వివిధ ప్రాంతాలలో నిర్వాహిచుచున్న 50 వేసవి శిక్షణ శిబిరాలకు క్రీడా సామగ్రి డి ఎస్ డి ఓ ఎస్ ఎ అజీజ్ చేతులమీదగా క్యాంపు ఇంచార్జుకు పంపిణీ చేశారు.

మొదటి డైకిన్ ఫుల్ లైన్ సొల్యూషన్స్ ప్లాజా ప్రారంభం

విశాలాంధ్ర విజయవాడ (లబ్బీపేట) : డైకిన్ ఎయిర్కండీషనింగ్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్, డెకిన్ ఇండస్ట్రీస్ లిమిటెడ్ విజయవాడలో తమ మొదటి డైకిన్ సొల్యూషన్స్ ప్లాజా (ఫుల్ లైన్)ను సోమవారం ఘనంగా సంస్థ ప్రతినిధులు ప్రారంభించారు. ఈ కొత్త డైకిన్ ఫుల్ లైన్ ప్లాజ విజయవాడ దాని విజ్ఞానంగల వినియోగదారుల సామర్థ్యానికి మా నిబద్ధతను ప్రతిబింబిస్తుందన్నారు. డైకిన్ కార్యాలయ ప్రారంభోత్సవం సందర్భంగా డైకిన్ ఇండియా చైర్మన్ మేనేజింగ్ డైరెక్టర్ కె.జె. జావా మాట్లాడుతూ, "భారతదేశం బలమైన వృద్ధి వ్యాపార పథాన్ని ప్రదర్శిస్తున్నందున ఎపి అంతటా మా విధానంలో దూకుడుగా ఉండటానికి మేము ప్రణాళికలు సిద్ధం చేస్తున్నామన్నారు.

కొత్త డైకిన్ సొల్యూషన్స్ ఫాజా (ఫుల్ లైన్) డైకిన్ యొక్క ప్రయత్నాన్ని బలోపేతం చేయడానికి ఒక ముఖ్యమైన అడుగుగా వర్ణించారు. మా బలమైన డీలర్ నెట్వర్క్ ఉద్యోగుల ద్వారా అత్యంత నైపుణ్యం కలిగిన అమ్మకాలు, సేవ మరియు నిర్వహణ నెట్వర్క్ తో సరిపోలని వినియోగదారు అనుభవాన్ని అందించడానికి మేము కట్టుబడి ఉన్నామన్నారు.

ఈ సందర్భంగా, డైకిన్ ఇండియా సీనియర్ వైస్ ప్రెసిడెంట్ %ఁ% ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ మిస్టర్ సంజయ్ గోయల్ మాట్లాడుతూ మా మార్కెట్ ఉనికిని బలోపేతం చేయడానికి మరింత దూకుడు విధానాన్ని అవలంబించడానికి సిద్ధంగా ఉన్నామన్నారు. కొత్త ఉత్పత్తుల ప్రారంభోత్సవం ప్రకిన్ యొక్క మార్కెట్ వాటాను పరిశ్రమ నాయకత్వాన్ని పెంపొందించే లక్ష్యంలో ఒక వ్యూహాత్మక చర్య అన్నారు. మా అంకితభావంతో కూడిన డీలర్ భాగస్వాములు ఉద్యోగుల మద్దతుతో, అత్యంత నైపుణ్యం కలిగిన అమ్మకాలు, సేవ నిర్వహణ నెట్వర్క్ మద్దతు ఇస్తూ, అసాధారణమైన వినియోగదారు అనుభవాన్ని అందించడంలో మా నిబద్ధత స్థిరంగా ఉంటుందన్నారు. దక్షిణ మార్కెట్ గత ఏడాది 130 శాతం పైగా వృద్ధి చెందిందన్నారు. డైకిన్ ఇండియా 2025 నాటికి ఇది 4,000 కోట్లకు చేరుకుంటుందని అంచనా వేస్తోందన్నారు. రాబోయే 12 నెలల్లో 20 శాతం మార్కెట్ వాటాను పొందేందుకు యు పి అంతటా భారీ మార్కెటింగ్ %ఁ% ప్రమోషలో పెట్టుబడి పెట్టడానికి మేము యోచిస్తున్నామన్నారు.

పచ్చదనాన్ని కాపాడుకుని పర్యావరణాన్ని కాపాడుకోవాలి

విశాలాంధ్ర,విజయవాడ (గాంధీనగర్) : రాష్ట్ర వ్యాప్తంగా పచ్చదనాన్ని కాపాడుకుని పర్యావరణాన్ని కాపాడుకోవాలి.పచ్చదనాన్ని కాపాడుకుంటేనే మన పిల్లల భవిష్యత్తు బాగుంటుంది అని ఆంధ్రప్రదేశ్ గ్రీన్ అండ్ బ్యూటిఫికేషన్ ఛైర్

పర్సన్ గా బాధ్యతలు చేపట్టిన మన్నూరు సుగుణమ్మ తెలిపారు. సోమవారం విజయవాడ లోని ఐలాపురం హోటల్ లో ఆంధ్రప్రదేశ్ గ్రీన్ అండ్ బ్యూటిఫికేషన్ ఛైర్ పర్సన్ గా బాధ్యతలు స్వీకరించారు.అనంతరం అభినందన సభ నిర్వహించారు.ఈ సందర్భ:గా ఆమె మాట్లాడుతూ నాపై నమ్మకంతో సీఎం చంద్రబాబు కీలక పదవి ఇచ్చి గురుతర బాధ్యతను అప్పగించారన్నారు.ఈ పదవి కి సంపూర్ణ న్యాయం చేసేందుకు నూటికి నూరు శాతం చిత్తశుద్ధితో పనిచేస్తా అన్నారు.ఆధ్యాత్మిక నగరం తిరుపతి ని మరింత సుందరంగా తీర్చిదిద్దుతా, రాజధాని అమరావతి ని పచ్చదనం తో నింపేందుకు కష్టపడి పనిచేస్తా అని హామీ ఇచ్చారు. సీఎం చంద్రబాబు ఆశయాలకు ,ఆదేశాలకు అనుగుణంగా పనిచేస్తా అన్నారు.తనను ప్రత్యేకంగా గుర్తించి ఈ పదవి ఇచ్చి మన అందరికీ సీఎం చంద్రబాబు గౌరవాన్ని కలిగించారన్నారు.సుందర ,వికసిత్ ఆంధ్రప్రదేశ్ గా తీర్చి దిద్దేందుకు కృషి చేస్తా.నాకిచ్చిన బాధ్యతను నూటికి నూరుశాతం నెరవేర్చుతా అన్నారు. ఈ సందర్భంగా చంద్రబాబు, లోకేష్ ,పవన్,సహ నాకు సహకరించిన వారందరికీ ధన్యవాదాలు తెలిపారు.అనంతరం ఆమెను ఘనంగా సత్కరించారు.ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యేలు బోండా ఉమా మహేశ్వరరావు, పులివర్తి నాని,శ్రావణి,ఎమ్మెల్సీ గ్రీష్మ,మాజీ ఎమ్మెల్సీ ఐలాపురం వెంకయ్య, తదితరులు పాల్గొన్నారు.

వైభవంగా శ్రీ రుక్మిణీ, సత్యభామ సమేత వేణుగోపాలస్వామి వార్ల దివ్య శాంతి కల్యాణోత్సవం

విశాలాంధ్ర-విజయవాడ (వన్‌టౌన్): విజయవాడ రూరల్ మండలం నున్నలోని శ్రీ రుక్మిణీ, సత్యభామ సమేత వేణుగోపాలస్వామి వార్ల దివ్య శాంతి కల్యాణోత్సవం అత్యంత భక్తి శ్రద్ధలతో వైభవోపేతంగా నిర్వహించారు. అశేష భక్త జనసందోహం సమక్షంలో దేవదాయ, ధర్మదాయశాఖ కార్యనిర్వహణాధికారి ఎస్ హేమలతాదేవి పర్యవేక్షణలో స్వామి వార్ల దివ్య శాంతి కల్యాణోత్సవం వైభవోపేతంగా జరిగింది. సుమారు 600 సంవత్సరాల క్రితం నూజివీడు జమిందారు మేకా రాజా వెంకటాద్రి అప్పారావు జమిందారు ప్రతిష్ఠించిన శ్రీ రుక్మిణీ, సత్యభామ సమేత వేణుగోపాలస్వామి వార్ల దేవస్థానంలో ఐదు రోజులపాటు పంచాహ్నిక దీక్షతో వైఖానస ఆగమమును అనుసరించి నిర్వహించిన అష్టబంధన సంప్రోక్షణ కుంభాభిషేక కార్యక్రమాలు సోమవారంతో ముగిశాయి. తొలుత స్వామి వార్లకు విష్వక్సేన పూజ, పుణ్యాహవచనము, కుంభారాధన, ప్రధాన హోమములు, మహా పూర్ణాహుతి, కళావాహన, అర్చన, బ్రహ్మఘోష, నీరాజనము నిర్వహించారు. ఐదు రోజులు పీటలపై కూర్చున్న దంపతులు భక్త ప్రపత్తులతో మహా పూర్ణాహుతి కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో జ్యోతిష్య పండిట్ డాక్టర్ మామిళ్లపల్లి ఫణికుమార్, రుత్విక్కులు రొంపిచర్ల లోకాభిరామ, పరుచూరి నరహరి, అగ్నిహోత్రం చక్రధరాచార్యులు తదితరులు పాల్గొన్నారు.

విశాలాంధ్ర

కొనసాగుతున్న వేసవి శిక్షణ శిబిరం

విశాలాంధ్ర- పెదనందిపాడు : స్థానిక శాఖా గ్రంథాలయంలో గ్రంథాలయ అధికారిని పి.సుభాషిని ఆధ్వర్యంలో విద్యార్థులకు నిర్వహిస్తున్న వేసవి విజ్ఞాన శిక్షణ శిబిరం కొనసాగుతుంది. సోమవారం శిక్షణ శిబిరంలో ఏస్టీయూ రాష్ట్ర కౌన్సిలర్ గేరా మోహన్‌రావు పాల్గొని పుస్తక పఠనం ద్వారా ప్రపంచ మేధస్సుతో పాటు మానసిక ఉల్లాసం కలుగుతుందని చెప్పా రు. ఈ కార్యక్రమంలో తమలపాకుల సుబ్బారావు, మంజుల, గ్రంథాలయ పాఠకులు పాల్గొన్నారు.

శ్రీ రామకృష్ణ శాంతి ఆశ్రమం ఆవరణంలో మహా యజ్ఞం

విశాలాంధ్ర- అమరావతి : మండలంలోని పొందుగల గ్రామంలో శ్రీ గాయత్రి తీర్థం(శ్రీ రామకృష్ణ శాంతి ఆశ్రమం ఆవరణంలో మహా యజ్ఞం నిర్వహించారు. వేదమూర్తి అపోనిష్ట పండిత రామ శర్మ ఆచార్య ధర్మపత్ని మాతభగవతి దేవి శర్మ యొక్క జన్మశతాబ్ది, అఖండదీపం పెట్టినవద సంవత్సరముల పూర్తి అయిన సందర్భంగా ఆదివారం పావన కృష్ణా నది తీరాన గాయత్రి తీర్థం శ్రీ రామకృష్ణ శాంతి ఆశ్రమం ఆవరణంలో మనదేశం బాగుండాలని మనదేశ ప్రజలు సుఖసంతోషాలతో ఉండాలని 108 కుండములతో మహా యజ్ఞం నిర్వహించారు. అనంతరం పూర్ణాహుతి కార్యక్రమం జరిగింది. ఈసందర్భంగా వచ్చిన భక్తులకు అన్న ప్రసాదం అందచేశారు. ఈ మహా యజ్ఞం కార్యక్రమానికి మండల గ్రామాల నుండి పెద్ద ఎత్తున భక్తులు పాల్గొన్నారు. రాష్ట్రాల నుండి గాయత్రి పరివార్ వేలాదిగాభక్తులు పాల్గొన్నారు. శ్రీ గాయత్రి తీర్థం శ్రీ రామకృష్ణ శాంతి ఆశ్రమం నిర్వాహికులు భక్తులను ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా తీర్థ ప్రసాదాలు అందజేశారు.

గ్రంథాలయ వేసవి విజ్ఞాన శిబిరం

విశాలాంధ్ర - తెనాలి : నెహ్రూ రోడ్డులోని గ్రేడ్-1 శాఖా గ్రంథాలయంలో కొనసాగుతున్న వేసవి విజ్ఞాన శిబిరంలో సోమవారం ఉదయం 8 గంటల నుండి 11 గంటల వరకు విద్యార్థులకు శిక్షణా తరగతులు నిర్వహించారు. విద్యార్థులు వేసవి సెలవులను సక్రమంగా వినియోగించుకోవడానికి, వారికి ఆసక్తి గల పాఠ్యేతర కార్యకలాపాలలో పరిచయం పొందడానికి ఎంతగానో దోహదపడతాయని గ్రంథాలయ రికార్డు అసిస్టెంట్ యస్.లావణ్యసుధ తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పాఠశాల స్థాయి విద్యార్థులకు చదివే అలవాటును పెంపొందించడం, గ్రంథాలయాన్ని సందర్శించే అలవాటు చేయడం దీని ముఖ్య ఉద్దేశ్యమన్నారు. 6వ తరగతి నుండి 10వ తరగతి వరకు చదువుతున్న విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. రిటైర్డ్ గ్రంథాలయ అధికారి మొవ్వా సుబ్బారావుచే యోగా, ధ్యానం తరగతులు నిర్వహిస్తున్నామన్నారు. అహమ్మద్ హుస్సేన్, బొల్లిముంత కృష్ణ మాస్టారులు పిల్లలకు పాటలు పాడడంలో శిక్షణనిస్తున్నారని చెప్పారు. అనంతరం ఇండోర్ గేమ్స్ చెస్, కారమ్స్, లుడో, స్కిప్పింగ్ వంటివి వారిచే ఆడిస్తున్నామని తెలిపారు. తల్లిదండ్రులు, పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థులను గ్రంథాలయానికి వచ్చే విధంగా సహాయ సహకారాలు అందిస్తున్నందుకు ధన్యవాదాలు తెలిపారు.

కరాలపాడు మాజీ సర్పంచ్ అంబిరెడ్డి మృతి

విశాలాంధ్ర - పిడుగురాళ్ల : పిడుగురాళ్ల మండల పరిషత్ మాజీ అధ్యక్షులు ముదేల వెంకటేశ్వరరెడ్డి తండ్రి కరాలపాడు గ్రామ మాజీ సర్పంచ్ ముదేల అంబిరెడ్డి మృతి చెందారు. కరాలపాడు గ్రామ సర్పంచ్‌గా అంబిరెడ్డి అభివృద్ధిలో తనదైన ముద్ర వేసి గ్రామస్తుల మన్ననలు పొందారని ఆయన అకాల మరణం పట్ల వైసిపి రాష్ట్ర వైద్య విభాగం అధికార ప్రతినిధి డాక్టర్ చింతలపూడి అశోక్ కుమార్ సంతాపం తెలిపారు. అంబిరెడ్డి పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థిస్తున్నట్లు డా. అశోక్ పేర్కొన్నారు.

ప్రజలే దేవుళ్లుగా పనిచేస్తున్న ఏకైక పార్టీ టీడీపీ

విశాలాంధ్ర - వినుకొండ : దేశంలోనే ప్రజలే దేవుళ్లుగా పనిచేస్తున్న ఏకైక రాజకీయపార్టీ తెలుగుదేశం మాత్రమే అంటూ ముక్తకంఠంతో పల్నాడు జిల్లా ముఖ్యనాయకులంతా నినదించారు. పేదవాడికి పట్టెడన్నం, ఆత్మ గౌరవం, ఆర్థిక అభ్యున్నతే లక్ష్యంగా ఎన్టీఆర్ ఏ ఆశయాలతో పార్టీని ప్రారంభించారో, వాటినే ముఖ్యమంత్రి చంద్రబాబు ముందుకు తీసుకుని వెళ్తున్నారని తెలిపారు. ఈ నెల 27నుంచి కడప వేదికగా జరగబోతున్న తెలుగుదేశం పార్టీ మహానాడుకి సన్నాహకంగా సోమవారం వినుకొండలో నియోజకవర్గ స్థాయి మహానాడును నిర్వహించారు. గడిచిన ఏడాది సాగించిన పోరాటాలు, సాధించిన విజయాలు గుర్తుచేసుకుంటూనే రానున్న ఏడాదికి సన్నద్ధం కావడానికి ఈ సందర్భాన్ని సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. వినుకొండలో ప్రభుత్వ చీఫ్ విప్, స్థానిక ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు ఆధ్వర్యంలో నియోజకవర్గస్థాయి మహానాడు నిర్వహించారు. తిమ్మాయపాలెం రోడ్డులోని వై కన్వెన్షన్ హాలులో నియోజకవర్గ స్థాయి మహానాడు సోమవారం ఘనంగా జరిగింది. ప్రభుత్వ చీఫ్ విప్ జీవీ ఆంజనేయులు, తెలుగుదేశం పార్టీ పార్లమెంటరీ పార్టీ నేత, నరసరావుపేట ఎంపీ లావు శ్రీకృష్ణదేవరాయలు, ఎమ్మెల్సీ ఆలపాటి రాజేంద్రప్రసాద్, తెలుగుదేశం పార్టీ పల్నాడు జిల్లా అధ్యక్షుడు కొమ్మాలపాటి శ్రీధర్, జీడీసీసీబీ ఛైర్మన్ మక్కెన మల్లికార్జునరావు, తదితరులు పాల్గొన్నారు. ముందుగా తెలుగుదేశం పార్టీ జెండా ఆవిష్కరించారు. అనంతరం తెదేపా వ్యవస్థాపకులు దివంగత నందమూరి తారక రామారావు విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. నాయకులు శ్రేణుల్లో ఉత్సాహం నింపారు. రాష్ట్రాభివృద్ధే లక్ష్యంగా పని చేస్తున్న ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సారథ్యంలో అంతా కలిసి ముందుకు సాగుదామని పిలుపునిచ్చారు. 27 నుంచి 29వ తేదీ వరకు కడపలో జరగనున్న రాష్ట్ర మహానాడును విజయవంతం చేద్దామని పిలుపునిచ్చారు. తెదేపా పేద, బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి కోసం పుట్టిందని, ప్రజల సంక్షేమం ఓ వైపు.. రాష్ట్ర అభివృద్ధి మరోవైపుతో తనదైన ముద్ర వేసుకుంటుందని అభిప్రాయపడ్డారు నేతలు. రాష్ట్రంలో పార్టీ పటిష్టతకు ప్రతి ఒక్కరూ కృషి చేస్తున్నారని అలాగే నియోజకవర్గంలోనూ కార్యకర్తలు, అభిమానులు, నాయకులు, సైనికుల్లా పనిచేయాలని జీవీ ఆంజనేయులు పిలుపునిచ్చారు. ఎన్టీఆర్‌కు భారతరత్న, వరికపూడిశెల ప్రాజెక్టు నిర్మాణం, అగ్రికల్చర్, వెటర్నరీ కళాశాలల ఏర్పాటు, లెదర్ పార్కు, బొల్లాపల్లిలో ఇండస్ట్రియల్ పార్కు అభివృద్ధి, మౌలిక వసతుల కల్పన, ఎస్సీ, ఎస్టీ, బీసీ రైతులందరికీ బోర్లు, ఎస్టీ గిరిజన ఆశ్రమ పాఠశాల మంజూరు, పి.ఎం.జి.ఎస్.వై. పథకం కింద మైనర్ ఇరిగేషన్ చెరువులను ఆర్ఆర్ఆర్ పథకం కింద అభివృద్ధి చేయాలని తీర్మానించారు.

ఈ సందర్భంగా మొదట మాట్లాడిన తెలుగుదేశం పార్టీ లోక్‌సభా పక్ష నాయకుడు, నరసరావుపేట ఎంపీ లావు శ్రీకృష్ణదేవరాయలు ఎన్టీఆర్ హయాం నుంచి తెలుగుదేశం పార్టీ అంటే అభివృద్ధి, సంక్షేమానికి పర్యాయపదంగా నిలిచిందన్నారు. చీఫ్‌విప్ జీవీ ఆంజనేయులు మాట్లాడుతూ సమాజంలో వెనకబడిన వర్గాల అభ్యున్నతి కోసం పెట్టిన పార్టీ తెలుగుదేశంలో ఉన్నందుకు ప్రతిఒక్కరు ఎంతో గర్వపడాలన్నారు. తెలుగునాట బీసీలకు రిజర్వేషన్లు కల్పించి వారి రాజకీయ చైతన్యం, నాయకత్వానికి బాటలు వేసింది ఎన్టీఆర్, చంద్రబాబే అన్నారు. ఎన్టీఆర్ జయంతి సందర్భంగానే జరగబోతున్న కడప మహానాడుకు పెద్దఎత్తున స్వచ్ఛందంగా తరలిరావాలని పిలుపునిచ్చారు. అనంతరం పల్నాడు జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు కొమ్మాలపాటి శ్రీధర్ మాట్లాడుతూ తెలుగునాట రాజకీయ చైతన్యం, అన్నివర్గాలకు అధికారం తెలుగుదేశం పార్టీ ద్వారానే సాకారమైందన్నారు. అలాంటి చైతన్యవంతమైన పార్టీలో ఉన్న వారంతా అదే విలువలతో పనిచేస్తున్నా రన్నారు. లక్ష్యాలు పెట్టుకోవాలి. వాటి చేరుకునే ప్రణాళికలు ఉండాలి. మహానాడు ద్వారా అందుకు అవకాశం చిక్కుతుంది. సామాజిక న్యాయానికి ఎప్పుడూ పార్టీ అధిష్ఠానం పెద్దపీట వేస్తుందన్నారు. ఎమ్మెల్సీ ఆలపాటి రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ ఎన్నో కష్టాలు దాటుకుని వచ్చిందని, ఎప్పుడూ ప్రజల్లో ఉండాలనేదే సీఎం చంద్రబాబు సంకల్పమన్నారు. జగన్ రెడ్డి తెదేపానే లేకుండా చేయాలని చూశారని, వైకాపా ఉంటుందో లేదో తెలియని పరిస్థితి ఏర్పడిందన్నారు. ఎన్నికల ముందు కూటమి ప్రభుత్వం ఇచ్చిన ప్రతి ఒక్క హామీ అమలుకు ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. ఈ కార్యక్రమంలో మానుకొండ శివప్రసాద్, గంగాధర్, మండల పార్టీ అధ్యక్షులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

సమాజంలో ఉత్తమ వైద్యులుగా సేవలందించాలి

విశాలాంధ్ర - గుంటూరు సిటీ: వైద్యరంగంలో సంభవిస్తున్న అధునాతన సాంకేతిక పరిజ్ఞానాన్ని ప్రతి వైద్య విద్యార్థి అందిపుచ్చుకుని సమాజంలో ఉన్నతమైన వైద్యులుగా సేవలందించాలని ఎన్టీఆర్ ఆరోగ్య విశ్వ విద్యాలయ వైస్ ఛాన్సలర్ డాక్టర్ పి.చంద్రశేఖర్ అన్నారు. సోమవారం భాష్యం మెడెక్స్ ఆధ్వర్యంలో జరిగిన పూర్వ విద్యార్థుల సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. సభకు భాష్యం మెడెక్స్ ప్రిన్సిపాల్ హరిబాబు అధ్యక్షత వహించారు. డాక్టర్ పి.చంద్రశేఖర్ మాట్లాడుతూ భాష్యం మెడెక్స్ నుండి వందలాది మంది విద్యార్థులు ప్రతిష్టాత్మక ఎయిమ్స్, జిప్మర్ వంటి సంస్థలలో సీట్లు సాధించి వైద్యవిద్యనభ్యసించడం ముదావహమన్నారు. క్రమశిక్షణ, పట్టుదలతో మీరు ఎంచుకున్న లక్ష్యాలను సాధించాలని విద్యార్థులకు సూచించారు. భాష్యం విద్యాసంస్థల ఛైర్మన్ భాష్యం రామకృష్ణ మాట్లాడుతూ భాష్యం మెడెక్స్ ద్వారా ఎంతో మంది విద్యార్థులు మెడికల్ సీట్లు సాధించి ప్రతిష్టాత్మక మెడికల్ కళాశాలల ద్వారా వైద్యవిద్య నభ్యసించి దేశ, విదేశాల్లో ఉత్తమ వైద్యులుగా రాణించడం ఒక గురువుగా తనకెంతో సంతృప్తినిచ్చిందన్నారు. భాష్యం విద్యార్థులు నలుమూలాలా భాష్యం ఖ్యాతిని ఇనుమడింపజేస్తున్నారని ఆనందం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో 300 మంది వైద్య విద్యార్థులు, అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది పాల్గొన్నారు.

ఆదర్శవంతమైన నాయకుల్లో అగ్రగామి 'పుచ్చలపల్లి సుందరయ్య'

విశాలాంధ్ర-గుంటూరు వైద్యం : అత్యంత ఆదర్శవంతమైన నాయకుల్లో అగ్రగామి పుచ్చలపల్లి సుందరయ్య అని అవగాహన సంస్థ కార్యదర్శి కొండా శివరామిరెడ్డి కొనియాడారు. భ్రష్టు పట్టిన నేటి రాజకీయ వ్యవస్థలో ఉన్నత విలువలు గల పుచ్చలపల్లి సుందరయ్య లాంటి వారు మరలా ఎదిగి వస్తేనే వ్యవస్థ ప్రక్షాళన అవుతుందన్నారు. పుచ్చలపల్లి సుందరయ్య వర్ధంతి సందర్భంగా స్థానిక అవగాహన సంస్థ కార్యాలయంలో 'సోషలిజంతోనే నూతన సమాజం'అన్న అంశంపై చర్చా కార్యక్రమం సోమవారం జరిగింది.

ఆయుర్వేదం పట్ల అపోహలు వీడి ఆచరిస్తే జీవితం ఆనందమయం

విశాలాంధ్ర - గుంటూరు వైద్యం : ఆయుర్వేదం పట్ల అపోహలు వీడి ఆయుర్వేద వైద్యాన్ని ఆచరిస్తే జీవితాంతం ఆనందంగా, ఆరోగ్యంగా ఉండొచ్చని ఆయుర్వేద వైద్యులు పీవీ నాగేంద్ర అన్నారు. ఆయుర్వేదం అనేది ఒక వైద్య విధానం మాత్రమే కాదని జీవనశైలి కూడా అని తెలిపారు. శరీరం, మనసు, ఆత్మ సమతుల్యత కాపాడటంపై ఆయుర్వేదం దృష్టి పెడుతుందని పేర్కొన్నారు. అరండల్ పేటలోని అవగాహన సంస్థ కార్యాలయంలో 'ఆయుర్వేద వైద్య విధానం-సంపూర్ణ ఆరోగ్యం' అన్న అంశంపై ఆరోగ్య సభ జరిగింది. ఈ సభకు ప్రముఖ యోగాచార్యులు అచ్యుత ఇందుశేఖర్ అధ్యక్షత వహించారు. డాక్టర్ పీవీ నాగేంద్ర మాట్లాడుతూ వ్యాధుల మూలాలను తెలుసుకొని రోగ ఉపశమనం కన్నా రోగ నివారణకే ప్రాధాన్యత ఇచ్చే ఆయుర్వేదం సంపూర్ణ ఆరోగ్యమే లక్ష్యంగా ముందుకు సాగుతుందన్నారు. మనిషి తనకు కలుగుతున్న బాధలను నివారించుకోవడానికి ప్రకృతిలో లభ్యమవుతున్న అనేక వృక్ష, ఖనిజ, రసాయన పదార్థాలను పరిశీలించి..పరిశోధించిన ఫలితమే ఆయుర్వేదమన్నారు. ఆధునిక వైద్యానికి లొంగని కొన్ని రకాలైన దీర్ఘకాలిక వ్యాధుల్ని, మొండి వ్యాధుల్ని సైతం ఆయుర్వేదం ద్వారా తగ్గించుకోవచ్చని, వెన్ను సంబంధిత వ్యాధులయిన సయాటికా, సర్వైకల్ స్పాండిలైటిస్‌లు 95 శాతం సర్జరీలు అవసరం లేకుండానే ఆయుర్వేద చికిత్సల ద్వారా తగ్గించుకోవచ్చని తెలిపారు. ప్రస్తుతం ఆయుర్వేదంలో పంచకర్మ విధానం బాగా ప్రసిద్ది చెంది ఉందని, ఈ విధానం ద్వారా కండరాలు, నరాలకు సంబంధించిన అనేక వ్యాధులకు విముక్తి కలుగుతుందని చెప్పారు. సమతుల్య ఆహారం, వ్యాయామం, ఆరోగ్యకరమైన జీవనశైలి గురించి ఆయుర్వేదం వివరిస్తుందని, నకిలీలు, నాటు మందులు వస్తున్నాయని, వాటి పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని హెచ్చరించారు. డాక్టర్ నాగేంద్రని సంస్థ సభ్యులు ఘనంగా సత్కరించారు. ఈ సభలో అవగాహన సంస్థ సభ్యులు ఏవి రామారావు, ఎన్.సదాశివలు పాల్గొన్నారు.